ong-5_ong-5.qxd 4/1/2026 12:01 AM Page 1



## మహిళలలో జీవనోపాధిని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**- సర్ఫ్ కమిషనర్ వాకాటి కరుణ**

**కొత్తపట్నం మార్చి 31 ప్రభాతవార్త**




మహిళలకు సెల్ఫ్ ఇస్తున్న లోన్లను మహిళల జీవనోపాధికి ఉపయోగపడతాయని మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని సెర్ఫ్ కమిషనర్ వాకాటి కరుణ అన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా డిఆర్డిఏ వెలుగు ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ కు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి నారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిషనర్ ఒకటి కరుణ మాట్లాడుతూ 25 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పేదరిక నిర్మూలన సంస్థ డిఆర్డిఏ వెలుగు మహిళల పట్ల ప్రత్యేక సర్వే నిర్వహించారు. పొదుపు సంఘాలకు ఇస్తున్న రుణాలు 60 శాతం సొంత అవసరాలకు వాడుకుంటున్నారని కేవలం 40 శాతం మాత్రమే జీవనోపాధికి ఉపయోగించుకున్నట్లు సర్వేలో వెల్లడైందన్నారు. 50 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల మంది మహిళలను మహిళా వ్యాపారవేత్తలుగా చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్దేశం అన్నారు. జిల్లాలో 1600 కోట్ల రుణాలు డిఆర్డిఏ వెలుగు ద్వారా పొదుపు సంఘాల మహిళలకు బ్యాంకులు లింకేజీ, స్త్రీ నిధి ఉన్నతి పీఎంఈజీపి వంటి సబ్సిడీ రుణాలు ఇచ్చామన్నారు. ఈ రుణాలను ఉపయోగించుకుని ఎంతమంది మహిళలు స్వయంగా జీవనోపాధిని పొందారు తెలుసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో సెల్ఫ్ ఏడి శ్రీరామ్ నాయుడు శ్రీనిధి ఎండి ప్రసాద్ డైరెక్టర్ ఆఫ్ అడ్మిన్ కళ్యాణ్ చక్రవర్తి డైరెక్టర్ ఆఫ్ ఫామ్ పద్మావతి డైరెక్టర్ ఆఫ్ నాన్ ఫామ్ శివ శంకర్ డైరెక్టర్ ఆఫ్ హ్యూమన్ డెవలప్మెంట్ సుధాకర్, కొత్తపట్నం ఏపీఎం బలగాని ప్రసాదరావు, 28 జిల్లాల పీడీలు ఏపీడీలు ఏపిఎం, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంగణ ఎంపికలో ఉద్యోగాలు సాధించి న ఎస్ఎస్ఎన్ విద్యార్థులు

**ఒంగోలు, ప్రభాతవార్త**




స్థానిక మంగమూరు రోడ్డు లోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కాలేజీలో స్పైక్వాడ్ అండ్ రేడియంట్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ వారు నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో 18 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు కాలేజీ చైర్మన్ యల్లటూరి రామకృష్ణారెడ్డి తెలియచేశారు. కాలేజీ ప్రిన్సిపాల్ వై సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈసంవత్సరంలో ఇప్పటివరకు మొత్తం 40 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించి నట్లు తెలియచేసారు. ఇంకా ఆయన మాట్లాడుతూ కాలేజీ లో చేరి ఫైనల్ ఇయర్ లో ఉన్న ప్రతి విద్యార్థికి ఉద్యోగ వచ్చేలా కృషి చేస్తాం అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు రవీందర్, నితిన్ మరియు కాలేజీ అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జాగిలానికి 50 వేలు అనే వార్త అవాస్తవం: డిఎస్పీ

**కొండపి, ప్రభాతవార్త**



జాగిలానికి 50 వేలు అంటూ ఒక పత్రికలో వచ్చిన వార్త లో నిజం లేదని అది కచ్చితంగా అవాస్తమని కందుకూరు డిఎస్పి సిహెచ్ వి బాలసుబ్రమణ్యం తెలిపారు. కొండపి మండలంలోని జాళ్ళపాలెం గ్రామంలో మార్చి 7న జరిగిన ఓ బంగారం దొంగతనం కేసులో నిందితున్ని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి రికవరీ చేసిన సొమ్మును మంగళవారం సర్కిల్ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో వెల్లడించారు. ఈ సందర్బంగా విలేకరుల సమావేశంలో నగల చోరీ సంఘటనలో దొంగలను గుర్తించేందుకు జాగిలాన్ని రప్పించడానికి 50,000 పోలీసు వారు అడిగినట్లుగా ఫిర్యాదుదారుడు ఆ నగదును ఇచ్చినట్లుగా అత్రికల్లో వచ్చిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లగా ఆయన మాట్లాడుతూ నగల పోయిన బాధితుడు ఏ విధంగా డబ్బులు ఇవ్వగలరని పత్రికల్లో వచ్చిన వార్తల్లో ఎటువంటి వాస్తవం లేదని ఆయన తీవ్రంగా ఖండించారు. మంగళవారం నగలు దొంగతనం చేసిన నిందితుడిని అదుపులోకి తీసుకొని కొండ పోలీస్‌స్టేషన్‌కి తీసుకువచ్చారు. అతని వద్ద నుండి దొంగలించబడిన తొమ్మిది లక్షల 25 వేల విలువైన రెండు బంగారు గొలుసులు నల్లపూసల గొలుసు రెండు జతల కమ్మలు రెండు పాపపు బిళ్ళలు వెరసి మొత్తం 78 గ్రాములు బంగారు ఆభరణాలను విలేకరు సమావేశంలో వెల్లడించారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన కొండపిసిఐ సోమశేఖర్ ఎస్సై ప్రేమ్ కుమార్ సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## అంగన్వాడీల డిమాండ్లు నెరవేర్చాలంటూ నిరసన

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**




ఏపిఅంగనవాడీలకు వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని, ఒంగోలు ప్రాజెక్టు కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు .స్థానిక ఒంగోలు ప్రాజెక్టు కమిటి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర కన్వీనర్ టి.మహేష్ మాట్లాడుతూ అంగన్వాడీలకు,కనీస వేతనాలు ఇవ్వాలని, గ్రాడ్యుయేట్ గ్రాడివిటీ గైడెన్స్ జీవోను ఐదును సవరణ చేయాలని పెండింగ్లో ఉన్న మినీ సెంటర్ మెయిన్ సెంట్రల్ గా మార్చాలని , ఐసిడిఎస్ పథకం ప్రారంభించి 50 సంవత్సరాలు అవుతున్న ఐసిడిఎస్ సేవలు వలన సమాజానికి మేలు జరుగిందని అనేక స్వచ్ఛంద సంస్థలు సుప్రీంకోర్టు తీర్పులు చెప్పాయి. కార్యక్రమంలో యూనియన్ నగర కార్యదర్శి కె.ఎమీమా, కె.వి సుబ్బమ్మ, జ్యోతి, రాజేశ్వరి పాల్గొన్నారు.

ప్రకాశం
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## వేసవి తాపాన్ని తగ్గించేందుకే చలివేంద్రాలు: శిద్దా సుధీర్

**చీమకుర్తి, ప్రభాతవార్త**



వేసవి తాపాన్ని తగ్గించేందుకు చలివేంద్రాలు ఎంతో దోహదపడతాయని చీమకుర్తి గెలక్సీ గ్రానైట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శిద్దా సుధీర్ కుమార్ అన్నారు. మంగళవారం వెలుగు సుబ్బారావు ఆధ్వర్యంలో రామతీర్థం వద్ద ఏర్పాటు చేసిన కూలింగ్ మినరల్ వాటర్, ఉచిత నిమ్మరసం చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేసవిలో ప్రజలందరికీ ఉపయోగపడేలా చలివేంద్రం ఏర్పాటు చేసిన వెలుగు సుబ్బారావును ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా శిద్దా సుధీర్ కుమార్ నిమ్మకాయ వాటర్ ను బాటసా రులకు స్వయంగా అందించారు. కార్యక్రమంలో కాట్రగడ్డ రమణయ్య, టిడిపి చీమకుర్తి మండల పార్టీ అధ్యక్షులు చలపతిరావు,బొమ్మిశెట్టి కిరణ్, ఏ గిరిబాబు, కందిమల్ల గంగాధర్, జనని సత్యనారాయణ, మండవ గోపి, బుల్లాబ్బాయి, హరి, ప్రసాద రెడ్డి, రామినేని యోగయ్య, యద్దపల్లి బ్రహ్మం పాల్గొన్నారు.

# అడిగేదెవ్వరూ.. అమ్మేసుకో..!

*- నల్లబజారులో ఒక్కో సిలిండర్ రూ.2వేలు*

*- ఏజెన్సీల దగ్గర వినియోగదారులు పడిగాపులు*

**ఒంగోలు, ప్రభాతవార్త**

నల్లబజారులో గ్యాస్ విక్రయాలు యధేచ్ఛగా సాగుతున్నాయి. గృహ అవసరాలకు వాడాల్సిన సిలిండర్లను అధిక ధరలకు కమర్షియల్ వినియోగానికి తరలిస్తున్నారు. ఇంటి అవసరాలకు బుక్ చేసిన వారికి వారాల పర్యాంతం గ్యాస్ దొరకడం లేదు. దీంతో సిలిండర్లు తీసుకుని ఏజెన్సీల దగ్గర పడిగాపులు కాస్తున్నారు. జిల్లాలో పది రోజులు అయినా ఇప్పటికీ డెలివరి చేయడం లేదు. జిల్లాలో చాలా ప్రాంతాల్లో వినియోగదారులు బుక్ చేసినా సిలిండర్లు డెలివరికి సిద్దంగా ఉన్నా డెలివరి చేయకుండా నల్లబజారులో అమ్ముకుంటున్నారు. ప్రశ్నించిన వారిని అవసరమైతే ఏజెన్సీకి వచ్చి తీసుకెళ్లమని సలహా ఇస్తున్నారు. ఒక్కో సిలిండర్ రూ.2వేలకు అమ్ముతున్నారు. దీంతో ఏజెన్సీల దగ్గర జనం బారులు తీరుతున్నారు. నిర్వాహకులను గ్యాస్ గురించి అడిగినా పట్టించుకోవడం లేదు. హోటళ్లకు గృహ వినియోగదారులే సిలిండర్ రూ.2వేలకు అమ్ముతున్నారు. రెండు సిలిండర్లు ఉన్న వారు ఒక సిలిండర్ ఉండగానే బుక్ చేసుకుని ఇలా సొమ్ము చేసుకుంటున్నారు. జిల్లాలో హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు సుమారు వెయ్యి వరకు ఉంటాయి. తోపుడు బండ్లు, చిన్న హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు వందల్లో ఉంటాయి. వీటిలో 70శాతంపైగా గృహ వినియోగ సిలిండర్లను వాడుతున్నారు.



చాలా హోటల్ నిర్వాహకులు బయటకు కట్టెల పొయ్యపై వంటలు చేస్తున్నట్లు చూపిస్తూ లోపల మాత్రం నల్లబజారులో కొన్న గ్యాస్‌తో వంటలు చేస్తున్నారు. అధికారులు సైతం బయట చూసి కట్టెల పొయ్యి వాడుతున్నారని తనిఖీలు చేపట్టడం లేదు. గ్యాస్ బుకింగ్‌లో వినియోగదారులకు కష్టాలు తప్పడం లేదు. ఫోన్ ద్వారా చేద్దామంటే కావడం లేదు. ఆన్‌లైన్‌లో ప్రయత్నించిన జరగడం లేదు. గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి అడిగితే చూస్తాం చేస్తాం అన్న ధోరణిలోనే సిబ్బంది వ్యవహారిస్తున్నారు. వాస్తవానికి ఒక సిలిండరు ఉన్న వారు 25 రోజుల అనంతరం రెండో సిలిండర్ ఉన్న వారు 30రోజులకు బుక్ చేసుకునే అవకాశం ఉంది. ఎప్పుడో రెండు మూడు నెలల కిందట గ్యాస్ బుక్ చేసిన వారు కూడా ఇప్పుడు ప్రయత్నిస్తే పని పూర్తి కాక ఇబ్బందులు తప్పడం లేదు. ప్రత్యేకించి పౌరసరఫరాల శాఖ ఏర్పాటు చేసిన కాల్ సెంటర్‌కు ఫోన్ చేస్తే అధికారుల జోక్యంతో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అప్పటికప్పుడు బుక్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఒంగోలు నగరంలో సంతపేట గ్యాస్ ఏజెన్సీ పై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. నిర్వాహకులు సహకరించకపోవడంతో వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సొంతపేట ఏజెన్సీపై ఫిర్యాదులు రావడంతో ఆ పరిధిలోని వినియోగదారులను పక్కనున్న మరో రెండు ఏజెన్సీలకు బదలాయించారు. గ్యాస్ వినియోగదారులు ఏడాదిగా గ్యాస్ వినియోగించుకోకుంటే తిరిగి ఈకేవైసీ చేస్తే గాని బుకింగ్ సాధ్యం కాదు. గతంలో గ్యాస్ బుక్ చేసిన తేదీ నుంచి కాకుండా సిలిండర్ డెలివరి ఇచ్చిన 25 రోజుల అనంతరం మాత్రమే బుక్ చేయాల్సి ఉంటుంది. ఆ లోగా ప్రయత్నిస్తే సాంకేతికంగా బుకింగ్ సాధ్యం కాదు. గతంలో ఒక ఫోన్ నెంబరు ఇచ్చి తాజాగా ఫోన్ నంబరు మారిన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇవన్నీ గ్యాస్ ఏజెన్సీ వద్దకు వెళ్లి సరిచేసుకోవాల్సి ఉంటుంది.

# అద్దంకి రెవిన్యూ డివిజన్‌లో అభివృద్ధి వేగవంతంగా జరగాలి

*- అధికారులలో నిర్లక్ష్యాన్ని సహించను*

*- అభివృద్ధిలో ప్రత్యేక ప్రణాళిక అవసరం*

*- పాలనపై ప్రజలలో సంతృప్తి పెరగాలి - జిల్లా కలెక్టర్*

**అద్దంకి, మార్చి 31, ప్రభాతవార్త**

జిల్లాలో అద్దంకి రెవెన్యూ డివిజన్ కూడా అభివృద్ధిపరంగా వేగంగా ముందుకు పయనించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ పి.రాజబాబు అన్నారు. మంగళవారం అద్దంకి రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో అభివృద్ధిపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అద్దంకిని నూతనంగా రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసిన నేపద్యంలో అభివృద్ధి విషయంలో ఎక్కడా అలసత్వం లేకుండా వేగంగా జరిగేలా చూడాలని ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. అభివృద్ధి విషయంపై మరింత దృష్టి సారించి సమన్వయంతో పని చేయాలని ఆయన అధికారులకు దిశా నిర్దేశం చేశారు. డివిజన్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్తు ప్రణాళికలు, రెవిన్యూ అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో అద్దంకి ఆర్డిఓ కార్యాలయంలో కలెక్టర్ ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.

**నిరక్ష్యాన్ని సహించను :**

ఉపాధి హామీ, పంచాయతీరాజ్ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్షించారు. మండల స్థాయి అధికారులు స్థానికంగా నివాసం ఉంటూ, ప్రతిరోజూ ఉదయం పారిశుద్ధం, ఉపాధి హామీ పనులను పరిశీలించాలని ఆయన ఆదేశించారు. తాగునీటి సరఫరా, శానిటేషన్ నిర్వహిస్తున్న తీరును రోజుకు ఒక గ్రామం చొప్పున పరిశీలించాలని స్పష్టం చేశారు. తాగునీటి ట్యాంకులను శుభ్రపరచడం, చేతిపంపులకు, కుళాయిలకు అవసరమైన మరమ్మతులు చేపట్టడం, భూగర్భ నీటిమట్టం పెంచడం వంటి పనులలో నిరక్ష్యం వహిస్తే సహించబోనని కలెక్టర్





హెచ్చరించారు. ఆయా విషయాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐ.వి.ఆర్.ఎస్. సర్వేలో ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెరిగేలా అధికారుల పనితీరు ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఉపాధి హామీ పనులు చేపట్టేందుకు వచ్చే మూడు నెలల కాలాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

**వ్యవసాయ విభాగంలో ప్రత్యేక ప్రణాళిక అవసరం ::**

ఎరువులు, రసాయనాల వినియోగాన్ని తగ్గించి పంట దిగుబడులు పెరిగేలా వ్యవసాయ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. దీనికోసం వచ్చే మూడు నెలల కాలానికి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలన్నారు. రైతన్నా మీకోసం కార్యక్రమంలో సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కల్పించడం, పంటల మార్పిడి దిశగా వారిని ప్రోత్సహించటం వంటి అంశాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు. వారానికి మూడు రోజులపాటు క్షేత్రస్థాయిలో పర్యటించాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మండలాల వారీగా నెలకొన్న పరిస్థితులను ఆయన అడిగి తెలుసుకున్నారు.

**పాలనపై ప్రజల్లో సంతృప్తి పెరగాలి ::**

పాలనపై ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరిగేలా రెవెన్యూ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వెబ్ ల్యాండ్, మ్యుటేషన్, 22(ఏ), ఇతరములు వంటి రెవెన్యూ సమస్యలపై మరింత దృష్టి సారించాలని చెప్పారు. రెవిన్యూ క్లినిక్ , మీకోసం కార్యక్రమాల్లో వస్తున్న అర్జీలను పునరావృతం కాకుండా సహేతుకంగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. మరిన్ని సమస్యలు తలెత్తకుండా ఎండార్స్ మెంట్ స్పష్టంగా ఉండాలన్నారు. అద్దంకి డివిజన్ లోని 22(ఏ) భూముల సమస్యను సత్వరం పరిష్కరించేలా క్షేత్రస్థాయిలో తాను విస్తృతంగా పర్యటిస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశాలలో సిపిఓ సుధాకర్ రెడ్డి, డిఎంహెచ్వో టి. వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో చిరంజీవి, డిపిఓ వెంకటేశ్వరరావు, డ్వామా పీ.డీ. జోసఫ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, ఆర్డీవో జాన్సన్, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ సువార్తమ్మ, ఏడీఏలు, ఎంపీడీవోలు, తహసిల్దారులు, ఎంఏవోలు, ఏపీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్‌లో పాల్గొన్న ఒంగోలు ఎమ్మెల్యే

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

ఒంగోలు నియోజక వర్గంలోని సమస్యలను పరిష్కరించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే తన ధ్యేయమని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు అన్నారు. టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు మంగళవారం ఉదయం ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అందులోనే కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దామచర్ల తక్షణమే పరిష్కరించారు మరికొన్నింటినీ సంబంధిత శాఖల అధికారులతో సంప్రదించి ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని దామచర్ల హామీ ఇచ్చారు. తాను నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే గ్రామస్థాయి నుంచి నగరంలోని అన్ని వార్డులలోని ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించడమే ధ్యేయమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని అర్హులైన వారు వారి సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పథకాల మంజూరుకు కృషి చేస్తానని దామచర్ల పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ప్రజలకు సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను అందజేయడంలో తన వంతు పాత్ర పోషిస్తానని దామచర్ల



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వెంకట్రావు నగర అధ్యక్షుడు బండారు మదన్ తదితరులు పాల్గొన్నారు.ఒంగోలు నగరంలోని టిడిపి నేతలు సమకూర్చిన దోమల మందు పిచికారి యంత్రాలు మరియు అన్నా క్యాంటీన్లలో వేడి నీటితో పాత్రలను శుభ్రపరిచే యంత్రాలను ఎమ్మెల్యే దామచర్ల చేతుల మీదుగా ఒంగోలు కార్పొరేషన్ కు అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా దాతలను దామచర్ల అభినందించారు.

# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్: 27 బైకులు స్వాధీనం

*- ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు, వన్ టౌన్ సిఐ నాగరాజు వెల్లడి*

**ఒంగోలు క్రైమ్ ప్రభాతవార్త**

ప్రకాశం, పల్నాడు, గుంటూరు జిల్లాలో ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్న బడేటి ఏడుకొండలు అనే వ్యక్తిని అరెస్టు చేసి అతను వద్దనుండి 27 ద్విచక్ర వాహనాలను, ఒక కిలో గంజాయిను స్వాధీన పరుచుకున్నట్లు ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు తెలిపారు. కొత్తపట్నం మండలం పాదర్తి గ్రామానికి చెందిన ఏడుకొండలు వ్యసనాలకు బానిసై సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడుతున్నాడు. ప్రకాశం పల్నాడు గుంటూరు జిల్లాలలో 27 ద్విచక్ర వాహనాలను చోరీ చేశాడు. ఒంగోలు ఒకటవ పట్టణ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో ఒక వాహనం కిలో గంజాయితో పట్టుబడటంతో అనుమానించిన ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు పర్యవేక్షణలో మరియు సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి లోతైన దర్యాప్తు చేపట్టారు. నేరం జరిగిన తీరును విశ్లేషిస్తూ కేసును నిరంతరం రివ్యూ చేస్తూ నేర స్థలం మరియు పరిసరాల్లో విచారణ జరిపి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి మరియు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగించారు. ఈ తనిఖీలలో 27 మోటార్ సైకిల్, ఒక కేజీ గంజాయిను పట్టుకున్నారు. వీటి విలువ సుమారు పది లక్షల రూపాయలకు పైగా ఉంటుందని అంచనా వేశారు కొత్తపట్నం మండలం పాదర్తి గ్రామానికి చెందిన ఏడుకొండలు చెడు వ్యసనాలకు లోనై సులభంగా డబ్బు సంపాదించాలనే తలంపుతో ఒంగోలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ మద్దిపాడు అద్దంకి వినుకొండ నగరపాలెం పోలీస్ స్టేషన్ నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ జి కొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 27 బైకు దొంగతనాలు చేసినట్లు పోలీసుల విచారణలో ఒప్పుకున్నాడు. ఇతనిపై గతంలోనూ అనేక పోలీస్ స్టేషన్లో పలు దొంగతనం కేసులు ఉన్నాయి. దొంగలింపబడిన బైకులను ఒంగోలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు సీఐ నాగరాజులు దొంగలు పంపబడిన బైకులను ప్రదర్శింప చేశారు. ఈ కేసును చేదుంచుటలో ప్రతిభ చూపిన పోలీస్ సిబ్బందిని ఎస్ పి వి హర్షవర్ధన రాజు అభినందించారు.





## ఈనెల 3న పి అండ్ టి ఎంప్లాయిస్ కోపరేటివ్ మహాసభ

**ఒంగోలు, ప్రభాతవార్త**

పి అండ్‌టి ఎంప్లాయిస్ కోపరేటివ్ సంఘం లిమిటెడ్ నెం.జె.673 ఒంగోలు యొక్క మహాసభను ఈనెల 3తేదిన ఉదయం 10గంటలకు స్థానిక సత్యనారాయణపురం రైతుబజార్ దగ్గర సంఘం ఆఫీస్ నందు ఛైర్‌పర్సన్ సాదినేని రంగారావు అధ్యక్షతన జరుపుటకు నిర్ణయించడమైనది. కావున సంఘ సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని సంఘం సెక్రటరీ జె విజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.



6_6.qxd 4/1/2026 12:13 AM Page 1



# కూకట్లపల్లిలో మేలు జాతి లేగ దూడల ప్రదర్శన

**బల్లికురవ, మార్చి 31, ప్రభాతవార్త**





మండలంలోని కూకట్లపల్లి గ్రామంలో మంగళవారం పశుసంవర్ధకశాఖ, పశుగణాభివృద్ది సంయుక్త సహకారంతో మేలు జాతి లేగ దూడల ప్రదర్శన కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన పశుగణాభివృద్ది ఈఈ డాక్టర్ మురళీకృష్ణ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రైతు సోదరులు పశువులకు లింగ నిర్ధారిత వీర్యాన్ని వినియోగించుకోవడం ద్వారా జాతి లక్షణాలు కలిగిన పెయ్య దూడలు పుడతాయన్నారు. ప్రభుత్వం 150 రూపాయలకు సబ్సిడీపై ఈ ఇంజెక్షన్‌ను అందజేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రదర్శనలో 45 లేగ దూడల దూడలు, సంబంధిత రైతులు పాల్గొన్నారు. మేలు జాతి లక్షణాలు కలిగిన దూడలను ఎంపిక చేసి వారికి ప్రత్యేక బహుమతులు, పాల్గొన్న ప్రతి రైతుకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ జి.శిరీష, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పెద్దపులి పంజాకు బలైన ఆవుల యజమానులకు

## నష్టపరిహారం అందజేసిన అటవీశాఖ

**యర్రగొండపాలెం, మార్చి 31, ప్రభాతవార్త**



యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని అటవికి దాపున ఉన్న గ్రామాలలో ఇటీవల కాలంలో పెద్ద పులి భారిన పడి చనిపోయిన ఆవులు గేదెలతో పాటు అడవి పందుల వలన పంట నష్టపోయిన రైతులకు అటవీశాఖ ఆధ్వర్యంలో నష్టపరిహారం చెల్లించినట్లు యర్రగొండపాలెం అటవీ క్షేత్రాధికారి ప్రసన్న జ్యోతి తెలిపారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పలు మండలంలోని అటవి దాపు గ్రామాలలో పెద్ద పులి దాడిలో చనిపోయిన ఆవుల యజమానులకు నష్టపరిహారంగా సుద్దకురవ తాండాకు చెందిన బనావత్ బాలు నాయక్‌కు రూ.15వేలు, రామవత్ మంత్రు నాయక్ రూ.20వేలు, అదే విధంగా మురికి మల్ల తాండకు చెందిన రామవత్ బాలుకు రూ.35వేలు చిన్నా పీఆర్సీ తాండాకు చెందిన దేశావత్ మంత్రు నాయక్ రూ.35వేలు తమ సిబ్బందితో కలిసి అందజేశారు. అదే విధంగా దోర్నాల మండలం పెద్ద బొమ్మలాపురం అటవీ సెక్షన్‌లో అడవి పందుల వలన పంట నష్టపోయిన కేతావత్ నాగలిబాయికి రూ.15వేలు చెక్కులను చెల్లించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీక్షేత్రాధికారి ప్రసన్న జ్యోతితో పాటు సిబ్బంది, బాధితులు పాల్గొన్నారు.

# ఘనంగా జీ-ఎఫ్ఎల్ఎన్ మెరిట్ టెస్ట్ నిర్వహణ

**నాగులుప్పలపాడు, మార్చి 31, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జీ-ఎఫ్ఎల్ఎన్ 75 డేస్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖాధికారులు టి.రవి, ఈవీరమణయ్యఅధ్యక్షతన క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు, పలువురు ఉపాధ్యాయుల పర్యవేక్షణ మండల స్థాయిలో మెరిట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈనెల 12వ తేదీ పాఠశాల స్థాయిలో 13వ తేదీ క్లస్టర్ స్థాయిలో మెరిట్‌టెస్టులు నిర్వహించడం జరిగింది. క్లస్టర్ స్థాయిలో మెరిట్ విద్యార్ధులకు మండల స్థాయిలో ఈ పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ మెరిట్ టెస్ట్‌కి ముఖ్య అతిధిగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి టి.రవికుమార్ హాజరవడం జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ జీ-ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల స్థాయిలో ప్రతి విద్యార్ధి చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియలు చేయడం వంటివి పూర్తి స్థాయిలో విద్యార్ధులు నేర్చుకునే విధంగా ఈ కార్యక్రమం ఎంతో దోహదపడిందని తెలిపారు. అలాగే ప్రతి గ్రామంలో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం గెలుపొందిన విద్యార్ధులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులను ఘనంగా సన్మానించి బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్ధులు మండల స్థాయిలో విజేతలుగా గెలుపొందడం జరిగింది.ఈ మెరిట్ టెస్ట్‌కి నిర్వాహకులుగా ఈ.ఆంజనేయులు, ఐవీ సుబ్బారావు, వై.సమతలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాసరావు, ఎం.సత్యవతి, ఎస్.కృష్ణవేణి, క్లస్టర్ సెక్రటరీలు ఎస్.సంజీవ కుమార్, ఏ.మాలకొండయ్య, టి.లక్ష్మీనారాయణ, స్థానిక పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు జి.వెంకటరావు, పలువురు ఉపాధ్యాయులు ఎస్‌కే మౌలాలి, టి.ఈశ్వరయ్య, బి.ఆంజనేయులు, వై.ఆంజనేయులు, సీహెచ్ శ్రీనివాసరావు, జి.శ్రీనివాసులు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండల స్థాయి జిఎఫ్ఎల్ఎన్ ప్రతిభా పరీక్షల్లో రాపర్ల విద్యార్థిని ప్రథమ స్థానం

**నాగులుప్పలపాడు, మార్చి 31, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థుల (1-5 తరగతులు) అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడానికి గ్యారంటెడ్ ఫౌడేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ(జీ-ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమం కింద 75 రోజుల కార్యచరణ ప్రణాళిక, మూల్యాంకనాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల అక్షరాస్యత,గణిత నైపుణ్యాలను పరీక్షించడానికి ఈ రోజు మండల స్థాయిలో జరిగిన ప్రతిభ పరీక్షల్లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(రైల్వే రోడ్), రాపర్ల విద్యార్థిని ఇందుర్తి రూపశ్రీ రెండవ తరగతిలో ప్రథమ బహుమతిని పొందింది. మండల విద్యాశాఖాధికారి రవి బహుమతిని అందించి అభినందించారు. మండల స్థాయిలో ప్రథమ బహుమతి పొందడానికి శిక్షణ ఇచ్చి తర్ఫీదు ఇచ్చినటువంటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.చంద్రశేఖర్‌ని,క్లాస్ టీచర్ భీమవరపు శ్రీనివాసరావుని ఎంఈఓ, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ప్రజలు, ఎస్ఎంసీ చైర్మన్, సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు.

# గ్రామాల పరిశుభ్రతకు అధికప్రాధాన్యత

**కందుకూరు మార్చి 31, ప్రభాతవార్త**





గ్రామాల పరిశుభ్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.ఇందుకోసం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నందన్నారు.ఇందుకు అవసరమైన నిధులు, పరికరాలనుస్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ సమకూరు స్తున్నట్లు ఆయన వివరించారు. ఇందులో బాగంగా మంగళవారం వలేటివారిపాలెంలో స్థానిక ఎంపీడీవో వై.శంకరరావు అధ్యక్షతన చెత్తసేకరణ వాహనాల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.అమ్మపాలెం, అంకభూపాలపురం,అయ్యవారిపల్లె, చుండి, బడేవారి పాలెం, లింగపాలెం, కొండసముద్రం, పోకూరు, శింగమనేనిపల్లె,పోలినేనిచెరువు, శాఖవరం, వలేటివారిపాలెం గ్రామాలకు 14 చెత్తసేకరణ రిక్షాలును మండలానికి మరొక స్వచ్ఛరథంను ఆయన ఆయా పంచాయతీలకు అందచేశారు. అదేవిధంగా వలేటివారిపాలెం,శాఖవరం,పోకూరు గ్రామాలకు గతంలో మంజూరైన ట్రాక్టర్లకు సంబంధించిన ట్రక్కులు అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎప్పటికప్పుడు వ్యర్థపదార్థాలను చెత్తను ఈ రిక్షాల ద్వారా సంపద కేంద్రాలకు తరలించాలన్నారు.తద్వారా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆయన నిర్వాహకులుకు సూచించారు.దీంతో ఆరోగ్యాంధ్ర ప్రదేశ్‌కు అదేవిధంగా స్వచ్ఛరథం ద్వారా వ్యర్థపదార్థాలను స్వచ్ఛరథం నిర్వాహకులుకు అందచేసి అవసరమైన వస్తువులను తీసుకోవాలని ఆయన వివరించారు.గ్రామాల్లోని శ్మశానాలలో సౌకర్యాలను మెరుగుపరచాలని ఆయన అదికారులుకు సూచించారు.పంచాయతీల్లో నిధులు దండిగా ఉన్నాయని, రోడ్లు, త్రాగునీరు,స్మశానాల అభివృద్ధి తదితర మౌలికవసతులకోసం ఖర్చుచేయాలని ఎమ్మెల్యే సూచించారు

**రెవిన్యూ సిబ్బందిపై ఆగ్రహం :**

వలేటివారిపాలెం మండల స్థానిక రెవిన్యూ సిబ్బంది నిర్లక్ష్యంపై ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇకనైనా పనితీరు మార్చుకోవాలని హెచ్చరించారు.ఇది తన సొంతమండలమని మంచి పేరు తేవాలని ఆయన అధికారులకు సూచించారు.సక్రమంగా పనిచేస్తేనే ప్రజల్లో గుర్తింపు ఉంటుందన్నారు.ఖాళీగా ఉన్న వీఆర్వో,పంచాయతీ కార్యదర్శుల పోస్టులను త్వరలో భర్తీచేస్తామన్నారు.అనంతరం ఆయన ప్రజలనుంచి అర్జీలు స్వీకరించారు.త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ డా॥ఈ చెన్నకేశవులు,ఎంపీడీవో శంకరరావు,డిప్యూటీ తహసిల్దార్ మధుసూదనరావు,మండల టిడిపి అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, వలేటి మధు, కొంకా రమేష్, సర్పంచ్ సాదు శ్రీలత, గ్రామపార్టీ అధ్యక్షుడు కాకుమాని ఆంజనేయులు, గ్రామపెద్దలు డా॥ దివి మోహన్‌దాస్, సొసైటీ అధ్యక్షుడు గుత్తా మహేశ్వరరావు, వలేటి నరసింహం,కాకుమాని హర్ష,తిరుపతయ్య,కొంకా రమేష్,వలేటి మధు,అంజయ్య, ఖాజావలి,నాయబ్ రసూల్,కూనిపాలెంసర్పంచ్ రాజారమేష్,ప్రగడ శ్రీను,ఘట్టమనేని లక్ష్మీనరసింహం, బెంజిమన్, మాలకొండ దేవాలయ మాజీచైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి,వీరయ్య,శిఖామణి, తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిభా విద్యాలయం ఆకస్మిక తనిఖీ

## - అపరిశుభ్రతలో గదులు - ప్రిన్సిపల్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం

**కందుకూరు మార్చి 31, ప్రభాతవార్త**



వలేటివారిపాలెం మండలంలోని పోలినేనిపాలెం సమీపాన గల కస్తూరిభా బాలికల విద్యాలయం అపరిశుభ్రతకు నిలయంగా ఉందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరినాగేశ్వరరావు మండిపడ్డారు. సంబందిత ప్రిన్సిల్ అరుణకుమారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన తన అధికార పర్యటనలో బాగంగా మార్గమద్యంలోని కస్తూరిభా విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీచేశారు,తరగతి గదులు,హాస్టల్ రూములు,బాత్రూములు, వంటగది,పరిసరాలను పరిశీలించారు. హాస్టల్‌లో వసతులు గురించి బాలికలతో మాట్లాడారు.బాత్రూములలో నీళ్లు నిలిచి ఉండడాన్ని ఆక్షేపించారు.అక్కడి నుంచి వచ్చే మురుగునీరు క్లాస్‌రూముల పక్కన నిల్వ ఉండడాన్ని తప్పుపట్టారు. ఇలాంటి అపరిశుభ్ర వాతావరణంలో పిల్లలకు సౌకర్యం ఎలా ఉంటుందన్నారు.ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రిన్సిపల్ నిప్రశ్నించారు. వెంటనే బాగు చేయించాలని సూచించారు.అలాగే హాస్టల్ రూమ్స్‌లో పేరుకుపోయిన చెత్తను చూసిన ఎమ్మెల్యే అవాక్కయ్యారు. మరోసారి ఇలా కనిపిస్తే చర్యలు తీసుకుంటానని గట్టిగా మందలించారు.మధ్యాహ్న భోజనాన్ని సైతం పరిశీలించి, మెనూ తప్పక పాటించాలని సూచించారు.విద్యార్థినిలుఇబ్బంది పడకుండా వరండాలో ఫ్లోరింగ్ఎత్తు పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కూనిపాలెం సర్పంచ్ నవులూరి రాజారమేష్ తదితరులు ఉన్నారు.

# ఆంధ్రకేసరి పలితాల్లో వివేకా విద్యార్థుల ప్రతిభ

**కందుకూరు మార్చి 31, ప్రభాతవార్త**



ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం మంగళవారం ప్రకటించిన 2వ సం॥ డిగ్రీ మూడవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో కందుకూరులోని శ్రీవివేకా డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు.బి.ఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థలకు చెందిన ఈ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు.వివరాల్లోకి వెళితే.. బీసీఏలో హెప్సిబా,మైథిలీ,విక్టరీలు వరుసగా 92,90,85మార్కులతో, బి.కాంలో దీవెన,మహిత,గ్రేసీలు వరుసగా91,82,80 మార్కులతో బీఎస్సీలో పి.విరీష,యమున,హారికలు వరుసగా 90,87,85 మార్కులతో ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలు పొందారు. ఇందుకు సహకరించిన, ప్రోత్సహించిన అధ్యాపకులనుఁ బి.ఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు,కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ జి.బాలభాస్కరరావు, బి.నరేంద్రబాబులు ప్రత్యేకంగా అభినందనందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, అకడమిక్ ఇన్చార్జి డి.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# అధ్యక్ష,కార్యదర్శులుగా మురళి,ఆనంద్

**కందుకూరు మార్చి 31, ప్రభాతవార్త**




కందుకూరు నియోజకవర్గ ఏఐటీయూసీ అధ్యక్షులుగా కె.మురళీ మరియు ప్రధాన కార్యదర్శిగా ఎర్రంశెట్టి ఆనందమోహన్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. పట్టణంలోని కోటారెడ్డి భవన్‌లో ఆదివారం ఎన్నికలు నిర్వహించారు.జిల్లాల పునర్విభజనలో బాగంగా నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరిగిందని సీపీఐ నేత వీరారెడ్డి తెలిపారు.గౌరవ అధ్యక్షులుగా బూసి సురేష్ బాబు, ఉపాధ్యక్షులు కాకుమాని రవణమ్మ, జమ్మలమడుగు రవి, కార్యదర్శి నత్తా రామారావు, సహాయ కార్యదర్శిగా కత్తి విజయ్, కోశాధికారిగా నీలి శెట్టి నరసయ్య, కమిటీ సభ్యులుగా డి నాగరాజు, పులి నాగేశ్వరరావు, బొల్లోజుల బాల బ్రహ్మాచారి, ఆలూరి రమేష్, మరో ముగ్గురితో కలిపి 15 మంది కమిటీని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆనందమోహన్ మాట్లాడుతూ ఏఐటీయూసీ అనుబంధ సంఘాలను బలోపేతం చేస్తానన్నారు.

# నేడే కలెక్టరేట్‌లో బీటీఏ నిరసన

**కందుకూరు మార్చి 31, ప్రభాతవార్త**




ఉపాధ్యాయుల సమస్యలపై ఏప్రిల్ 1న ఒంగోలు కలెక్టరేట్ వదద్ద నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బీటీఏ అధ్యక్షుడు అబ్దుల్లా తెలిపారు. ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని ఆయన ఉపాధ్యాయులుకు సూచించారు.కందుకూరులో డివిజన్ అధ్యక్షుడు రమణయ్య అధ్యక్షతన డివిజన్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్లా మాట్లాడుతూ ఉపాధ్యాయుల దశలవారీ పోరాటంలో బాగంగా 6వ దశగా కలెక్టరేట్లు వద్ద నిరసన కార్యక్రమం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు కల్లగుంట మోహన్ రావు డివిజన్ ప్రధాన కార్యదర్శి కొప్పోలు శ్రీనివాసరావు కందుకూరు మండల శాఖ బాధ్యులు ధన్యాసి కోటేశ్వరరావు గుడిపూడి అంజయ్య పిడి సుబ్రహ్మణ్యం శివన్నారాయణ వివి పాలెం మండల శాఖ బాధ్యులు వలేటి మాలకొండయ్య గుడిపూడి వెంకట్రావు పొన్నలూరు మండల శాఖ బాధ్యులు కసుకుర్తిఅంజయ్య మొదలగువారు పాల్గొన్నారు.

## విద్యార్థులు అభ్యాసన సామర్థ్యాల పెంపునకు జీఎఫ్ఎల్ఎన్ పోటీలు

**పుల్లలచెరువు, మార్చి 31, ప్రభాతవార్త**



స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పుల్లలచెరువు(మెయిన్) నందు మండల స్థాయి జీఎఫ్ఎల్ఎన్ పోటీలు నిర్వహించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి వెంకట భాస్కర్ తెలిపారు. ఈ పోటీలకు మండల అభివృద్ధి అధికారి మరియదాసు ముఖ్య అతిధిగా పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మరియదాసు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పోటీతత్వం విద్యార్థులు అలవర్చుకోవాలని ఆయన అన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం 1 వ తరగతి నుంచి 5వ తరగతి వరకు గల విద్యార్థులకు ప్రాథమిక అక్షరాస్యత అనగా విద్యార్థులు చదవడం రాయడం అక్షర జ్ఞానాన్ని పెంపొందించే విధంగా ఈ ప్రోగ్రామ్ అని ఆయన అన్నారు. అనంతరం మండల విద్యాశాఖాధికారి ఎం.వెంకట భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులలోని నాణ్యమైన విద్యను అందించుటకు గాను కనీస సామర్థ్యాలు సాధించుట కొరకు ఈ జీఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం ప్రవేశపెట్టిందని ఆయన తెలియజేశారు. అదే విధంగా మండల విద్యాశాఖాధికారి 2 ఎంజే ఇందిరా ప్రసాద్ మాట్లాడుతూ జీఎఫ్ఎల్ఎన్ 75 రోజుల ప్రణాళిక కార్యక్రమం మండలంలో అన్ని పాఠశాలలో నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. దానికి సంబంధించి పాఠశాల స్థాయిలో 23న, క్లస్టర్ పరిధిలో 24వ తేదీలలో పోటీలు నిర్వహించి ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మంగళవారం నాడు మండల స్థాయిలో పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికేట్స్ అందజేశామని తెలియజేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ జీఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాం విజేతలు.. పి.రేష్మ 1వ తరగతి ఎంపీపీఎస్ స్కూల్ పీవీపల్లి, బి.దీప్తి 2వ తరగతి ఎంపీపీఎస్ స్కూల్ చౌటపాచర్ల(ఎస్సీ), ఎస్.దీక్ష 3వ తరగతి ఎంపీపీఎస్ స్కూల్ కుందంపల్లి, ఎన్.శిరీష 4వ తరగతి ఎంపీపీఎస్ స్కూల్ చెన్నంపల్లి, ఎన్.భార్గవి5వ తరగతి ఎంపీపీఎస్ స్కూల్ చెన్నంపల్లి ఈ ఐదుగురు విద్యార్థులు రేపు 01-04-2026వ తేదీన జరగబోయే జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని వారు తెలిపారు. అదే విధంగా ఈ విద్యార్థులు రేపు జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో మార్కాపురంలో పాల్గొంటారని మండల విద్యాశాఖ అధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు రవికుమార్,కోటేశ్వరరావు,క్లస్టర్‌కాంప్లెక్స్ కార్యదర్శులుపూర్ణయ్య, రంగారావు,దానయ్య, ఉపాధ్యాయులు, క్లస్టర్ కాంప్లెక్స్ పరిధిలో ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు పొందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ల వైసీపీ విద్యుత్ ప్రభలో

## పాల్గొన్న ఎమ్మెల్యే బూచేపల్లి, మాజీ మంత్రి నాగార్జున

**సంతనూతలపాడు, మార్చి 31, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం గుమ్మలంపాడులోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి 61వ వార్షిక తిరునాళ్ల వేడుకలకు ముఖ్య అతిధులుగా దర్శి శాసనసభ్యులు, జిల్లా వైసీపీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మాజీ మంత్రి సంతనూతలపాడు వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మేరుగ నాగార్జున తదితరులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.వైసీపీ ఆధ్వర్యంలో రెండు విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేశారు. మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి ఆధ్వర్యంలో గుమ్మలంపాడు వైసీపీ నేతలు మొలకలపల్లి సుబ్బారావు,బొడ్డపాటి శ్రీనివాసరావు, మంగపాటి శ్రీనివాసరావు, తదితరులు ఒక విద్యుత్ ప్రభను ఏర్పాటు చేశారు. మద్దులూరు, తక్కెళ్ళపాడు, పేర్నమిట్ట వేములపాడు, తదితర గ్రామాలకు చెందిన వైసీపీ నేతలు మరొక విద్యుత్ ప్రభను ఏర్పాటు చేశారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో వైసీపీ గెలుపు తథ్యం అని ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జునలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. వైసీపీ నాయకులకు వారుఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. విద్యుత్ ప్రభలపై నిర్వహించిన కార్యక్రమాలను ప్రజలను హోరెత్తించాయి. ఈ కార్యక్రమాల్లో వేమా శ్రీనివాసరావు, దుంపా రమణమ్మ, మండలవైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, ఎంపీపీ బుడంగుంట విజయ, మద్దిపాడు ఎంపీపీ వి.అరుణ కోటిరెడ్డి, వైస్ ఎంపీపీ తన్నీరు రాగమ్మ, సర్పంచ్‌లు షేక్ పాత్య సాహెబ్, టి.వెంకటరెడ్డి, ఎంపీటీసీ నాగేశ్వరరావు, వైసీపీ నాయకులు మండవ వెంకట నారాయణ, దుంపా యల్లమందరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మహిళా నేతలు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# జి.ఎల్.ఎఫ్.ఎన్ పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు

**సింగరాయకొండ, మార్చి 31, ప్రభాతవార్త**



మండలంలోని పాత సింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలోని పెద్ద గొల్లపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గ్యారెంటీ లిటరసీ ఫౌండేషన్ న్యూమరసి (బిలిఎవి) పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటారు.మంగళవారం ఎంపీపీ పాఠశాల నందు బహుమతులు ప్రధానం కార్యక్రమం నిర్వహించారు .75 రోజుల శిక్షణ అనంతరం నిర్వహించిన పరీక్షల్లో 5వ తరగతి విద్యార్థి మసనం నందకిషోర్ మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించాడు. 2వ తరగతి విద్యార్థిని మసనం దీక్షిత ద్వితీయ స్థానం పొందింది.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.వి.బి. రాజేష్, ఎంపీడీఓ డి. జయమణి, ఎంఈఓ కత్తి శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థులకు అవార్డులు, మెడల్స్ అందజేసి అభినందించారు.విద్యార్థులు భవిష్యత్తులో మరింత రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఎం పుష్ప రాణి, ఉపాధ్యాయులు ప్రభాకర్ రావు విద్యార్థులు పాల్గొన్నారు.

# రేపు గిరి ప్రదక్షణ మహోత్సవం

**సింగరాయకొండ మార్చి 31 ప్రభాతవార్త**



మండలంలో దక్షిణ సింహాచలంగా ప్రసిద్ధిగాంచిన పాత సింగరాయకొండ గ్రామంలోని శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో గురువారం చైత్ర పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షిణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ధర్మకర్తలి మండల చైర్మన్ సన్నే బోయిన శ్రీనివాసులు నాయుడు,దేవస్థానం ఈవో కృష్ణవేణి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం దేవస్థానం దక్షిణ మెట్ల మార్గం ఎదురుగా ఉన్న మండపము నుండి ఉదయం ఏడు గంటలకు గిరిప్రదక్షిణ మహోత్సవం ప్రారంభమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## తిరునాళ్లను ప్రశాంతంగా జరుపుకోవాలిదర్శి సీఐ రామారావు

**తాళ్లూరు, మార్చి 31,ప్రభాతవార్త**



శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా గుంటి గంగ భవాని తిరునాళ్లను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని దర్శి సీఐ వై.రామారావు మంగళవారం గుంటి గంగ భవాని ఆలయం వద్ద వచ్చే నెల 3 తేది జరగనున్న తిరునాళ్ల సందర్భంగా పలుశాఖల అధికారులు,వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు,ప్రభల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న అయన తగు సూచనలు చేశారు. అసభ్య నృత్యాలకు తావివ్వకుండా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. పోలీసుల సూచనలను పాటించక పోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రెచ్చగొట్టే వ్యాఖ్యలు పోటాపోటీగా మైకులు ఏర్పాటు వంటివి చేయొద్దని స్పష్టం చేశారు. గత ఏడాది తిరునాళ్లలో నెలకొన్న ట్రాఫిక్ సమస్య పునరావతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోనున్నట్లు సీఐ తెలిపారు.ఈవో నర్రా నారాయణరెడ్డి మాట్లాడుతూ భక్తులకు దర్శనానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.సామాన్య భక్తులకు పెద్దపీఠ వేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో తహసీల్దార్ బచ్చల వెంకట రమణారావు, ఎంపీడీఓ పి. అజిత,ఆలయ ఈవో నర్రానారాయణరెడ్డి, దర్శి ఫైర్ ఆఫీసర్ జ్వాలాయ్య, ఎస్ఐ ఎస్. మల్లికార్జునరావు, డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి,విద్యుత్‌శాఖ ఎల్ఐలు వీవీఎస్ కాంతారావు, ఆళ్ల శ్రీనివాసరావు,ఆర్ఐ సుధీర్,టీడీపీ మండల అధ్యక్షులు మేడగం వెంకటేశ్వరరెడ్డి,నాయకులు వీ. సుబ్బయ్య,గొల్లపూడి వేణుబాబు,సానేసురేష్,వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు తూము వెంకట సుబ్బారెడ్డి,నాయకులుగోపుశ్రీనివాస్‌రెడ్డి,యత్తపుమధుసూదన్‌రెడ్డి,రికార్డ్‌అసిస్టెంట్‌కే.ప్రసాద్ పాల్గొన్నారు. మండల స్థాయి జి ఎఫ్ ఎల్ ఎన్ పోటీలుపొన్నలూరు ,మార్చి 31 (ప్రభాత వార్త ) ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించుటకు నిర్వహిస్తున్న మండల స్థాయి జిఎఫ్ఎల్ఎన్ పోటీలను మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి రవిచంద్రబాబు మాట్లాడుతూ ప్రాథమిక విద్య ను అభ్యసించే విద్యార్థులకు జి ఎఫ్ ఎల్ ఎన్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీలు పాఠశాల స్థాయి,మండల స్థాయిలో నిర్వహించి ఈ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను 4 వ తేదీ జరిగే జిల్లా స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు.ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఐదుగురిని జిల్లా స్థాయికి ఎంపిక చేయటం జరిగిందని తెలిపారు. మండల స్థాయి జి ఎఫ్ ఎల్ ఎన్ పోటీలలో ప్రతి తరగతి నుండి మొదటి స్థానం పొందిన విద్యార్థులను ఎంపిక చేసి వారికి ప్రశంసా పత్రం,మెమెంటోలను అందజేశారు.అదేవిధంగా పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో విద్యాశాఖాధికారి సుబ్బరామయ్య,కొండపి విశ్వేశ్వరరావు,క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు వై.వెంకటేశ్వరరావు,కెవిఎన్‌శైలజ,వివిధపాఠశాలలఉపాధ్యాయులు,తల్లిదండ్రులువిద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో అసంపూర్తి పనులను గుర్తించండి

- వాటిలో మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇవ్వాలి
- లింగసముద్రం మండలంలో 16 చెత్త రిక్షాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే
- ప్రజలకు చేరువయ్యే పని చేయాలని అధికారులు, నేతలకు సూచన
- ఎమ్మెల్యే నాగేశ్వరరావు

**లింగసముద్రం, మార్చి 31, ప్రభాతవార్త**





గ్రామాల్లో అంతర్గత, లింకు రోడ్లు, డ్రైవనేజీ కాలువలు, తాగునీటి సరఫరా, స్మశానాల అభివృద్ధి, ఇతర పనులకు సంబంధించి పెండింగ్ పనులను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పూర్తి చేయాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా లింగసముద్రం మండలంలోని 14 పంచాయతీల్లో చెత్త సేకరణకు 16 రిక్షాలను ఎమ్మెల్యే నాగేశ్వరరావు మంగళవారం పంపిణీ చేశారు.ప్రభుత్వ పథకాలను ప్రజలకు సక్రమంగా అందేలా చేయడం, అధికారులు, నేతల బాధ్యత. ఆ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే, అటు ప్రభుత్వానికి, ఇటు తనకు చెడ్డ పేరు వస్తుంది. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారికి దగ్గరయ్యేలా పని చేయాలని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు పేర్కొన్నారు. గ్రామాలలో తాగునీటి అవసరాల కోసం జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా నియోజకవర్గానికి మొదటి విడతగా 30 కోట్లు, రెండో విడతగా 15 కోట్లు మంజూరయ్యాయి. అలాగే చెరువుల అభివృద్ధికి 9 కోట్లు నిధులు వచ్చాయి. గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేసేందుకు నిత్యం అధికారులతో సమీక్షలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు. ప్రభుత్వ పెద్దలు కూడా తాను అడిగిన విధంగానే పెద్ద మనసుతో నిధులు మంజూరు చేస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు,మండల టీడీపీ అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్, పార్టీ నాయకులు అడపా రంగయ్య,అర్థాకుల పెద్ద సత్యం, అడపా నరసయ్య, బింకం నాగేశ్వరరావు, దేవకి సుబ్రహ్మణ్యం,జంపాల శివ, కృష్ణయ్య, వంకాయలపాటి మాల్యాద్రి, ఉన్నం వీరాస్వామి, సోంపల్లి మనోహర్, షేక్ నాయబ్ రసూల్, రాజవరపు మాలకొండయ్య,నీలం బ్రహ్మారెడ్డి,పొలిమేర చిన్న నాగిరెడ్డి, అత్తంటిరంగయ్య, నారిబోయిన నారాయణ, ఎందేటి ప్రసాద్, జనసేన నాయకులు కొణిదల శ్రీను,అన్ని గ్రామ పార్టీలు అధ్యక్షులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు,టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ బెట్టింగ్‌లపై ఎస్సై హెచ్చరిక

**లింగసముద్రం, మార్చి 31, ప్రభాతవార్త**




ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభమైన నేపథ్యంలో ఆన్‌లైన్,ఆఫ్‌లైన్ బెట్టింగ్‌లపై అప్రమత్తంగా ఉండాలని లింగసముద్రం ఎస్సై రాంబాబు హెచ్చరించారు.బెట్టింగ్‌ల వల్ల పలువురు మోసపోవడంతో పాటు జీవితాలు నాశనం చేసుకుంటున్నారని ఆందోళనవ్యక్తం చేశారు.మండలంలో ఎవరు బెట్టింగ్‌లకు పాల్పడవద్దని ముఖ్యంగా యువతజాగ్రత్తగా ఉండాలని సూచించారు. బెట్టింగ్‌లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

## రోటరీ ఆధ్వర్యంలో ఉచిత డెంటల్ క్యాంప్

**అద్దంకి, మార్చి 31, ప్రభాతవార్త**



ప్రభుత్వ బాలికల(బి సీ )వసతి గృహంలో ఉచిత డెంటల్ క్యాంప్‌ను మంగళవారం నిర్వహించారు. డెంటల్ క్యాంపుకు సహకరించిన వారు వారాహి దంత వైద్యశాల అద్దంకికి చెందిన డాక్టర్ సిహెచ్ భావన ప్రియదర్శిని, డాక్టర్ సిహెచ్ యామిని కృష్ణ ప్రియాంకల సహకారంతో ఈ క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ బాచిన శివధర పూర్ణచంద్రరావు,సెక్రటరీ అళహరి హరిప్రసాద్,తమ్మన శ్రీనివాసరావు, సభ్యులు,చెన్నుపల్లి నాగేశ్వరరావు చెన్నుపల్లి వెంకటేశ్వర్లు, ఊటుకూరు రామకోటేశ్వరరావు పువ్వాడ రామకోటేశ్వరరావు చప్పిడి వీరయ్య, లక్ష్మీరెడ్డి మహమ్మద్ రఫీ,భాష హాస్టల్ వార్డెన్ సుమలత తదితరులు పాల్గొన్నారు. ఈ క్యాంపులో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి సూచనలు సలహాలు ఇవ్వడం,అందరికీ టూత్ పేస్టులు టూత్ బ్రష్‌లు,స్నాక్స్ అందజేశారు. అనంతరం డాక్టర్లు ఇద్దరినీ రోటరీ క్లబ్ సన్మానించారు.

7_7.qxd 4/1/2026 12:14 AM Page 1



# అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి

**- కూటమి ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి**



**మార్కాపురం టౌన్, మార్చి 31, ప్రభాతవార్త**

అంగన్వాడీలకు వేతనాలు పెంచి కూటమి ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని స్థానిక సిడిపిఓ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కె.యం. రఫి మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనాలు ఇవ్వాలని, గ్రాట్యుటీ గైడ్లైన్స్ రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. హెల్పర్ల ప్రమోషన్లకి ఇచ్చిన గైడ్లైన్స్ జీవో 5 ని సవరణ చేయాలని, మే నెల అంతా వేసవి సెలవులుగా ప్రకటించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మినీ సెంటర్‌ని మెయిన్ సెంటర్‌గా మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక్క అవకాశం ఇవ్వండి అధికారంలోకి వచ్చిన వెంటనే వేతనాలు, ఇతర సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు దాటిన అంగన్వాడీల హామీల అమలు పట్ల నిర్లక్ష్యాన్ని ఆయన వ్యతిరేకించారు. రాష్ట్రంలో 1.4 లక్షల మంది అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు మినీ వర్కర్లు పేద గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకి అనేక సేవలందిస్తున్నారన్నారు. ఐసిడిఎస్ పథకం ప్రారంభించి 50 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఈ కాలంలో ఐసిడిఎస్ సేవల వలన సమాజానికి మేలు జరిగిందని అనేక స్వచ్ఛంద సంస్థలు సుప్రీంకోర్టు తీర్పులు చెప్పాయని స్పష్టం చేశారు. సమాజానికి ఉపయోగపడుతున్న ఈ ఐసిడిఎస్ పథకాన్ని బలోపేతం చేయాలని, ఈ పథకంలో పనిచేస్తున్న అంగన్వాడీ వర్కర్లను మూడో తరగతి ఉద్యోగులుగా, హెల్పర్లను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఇటీవల గుజరాత్ హైకోర్టు తీర్పు చెప్పిందన్నారు. 2022లోనే సుప్రీంకోర్టు అంగన్వాడీలందరికి గ్రాట్యుటీ అమలు చేయాలి అని తీర్పు చెప్పిందన్నారు. ఈ రెండు తీర్పులను అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవట్లేదన్నారు. ఐసిడిఎస్‌కి సరిపడా నిధులు కేటాయించట్లేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగలేదన్నారు. 42 రోజులు సమ్మె ముగింపు సందర్భంగానే అంగన్వాడీలకు 2024లో జూలైలో వేతనాలు పెంచుతామని రాతపూర్వకమైన మినిట్స్ ఉందన్నారు. ఈ ప్రభుత్వం వచ్చి 20 నెలలు దాటిందన్నారు. అంగన్వాడీలకు వేతనాల గురించి ఒక్కసారి కూడా మాట్లాడలేదన్నారు. ఇంత పెంచుతామనేది ఎటువంటి ప్రకటనలు లేవన్నారు. గ్రాట్యూటీ జీవో ఇచ్చిన నేటికీ అమలు కావట్లేదన్నారు. మట్టి ఖర్చులు జీవో అమలు చేయటానికి బడ్జెట్ లేదన్నారు. ఇంకా సగం మంది మినీ వర్కర్లు మెయిన్ వర్కర్లుగా అప్ గ్రేడ్ కాకుండా మిగిలిపోయారన్నారు. అందుకే అనివార్యంగా దశలవారీగా అనేక సార్లు ఉన్నతాధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా ఫలితం లేని కారణంగా బడ్జెట్ సమావేశాల సందర్భంగా మార్చి 2వ తేదీన వేలాదిమంది అంగన్వాడీలు విజయవాడకు తరలి వచ్చారన్నారు. ప్రభుత్వం నుండి ఏ స్పందన లేని ఫలితంగానే మహిళలు రాత్రిపూట టెంట్‌లోనే బైటాయించారన్నారు. మహిళలని కూడా చూడకుండా మార్చి 3వ తేది వేకువజామునే టెంట్ల మీద వందల మంది పోలీసులతో దాడి చేయించారన్నాని, లైట్లు ఆపేశారు, టెంట్లు పీకేశారు, వందల మంది మహిళలని ఈడ్చికెళ్లి జీవుల్లో కుక్కారని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు రాక్షసుల్లాగా వ్యవహరించి వందల మందిని అరెస్టులు చేశారని ఆరోపించారు. వాళ్ళని వందల కిలోమీటర్ల దూరం తీసుకెళ్ళి, కనీసం కాళకృత్యాలు తీర్చుకోవటానికి కూడా అవకాశం ఇవ్వలేదన్నారు. విజయవాడలో అరెస్టులు చేసిన వారిని పిడుగురాళ్ళ, సత్తెనపల్లి, నరసరావుపేట, చిలకలూరిపేట, బుట్టాయిగూడెం, పోలవరం, జంగారెడ్డిగూడెం, గనవవరం తదితర పోలీస్‌స్టేషన్‌లకు తీసుకెళ్ళి అక్కడే వదిలేసి వచ్చారన్నారు. ఎవరి దగ్గర డబ్బులు, ఆధార్ కార్డులు కూడా లేవని, ఇంత దుర్మార్గంగా అంగన్వాడీ మహిళల మీద రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడాన్ని ఆయన తీవ్రంగాఖండించారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం మొండి వైఖరి విడనాడకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రభావతి, హెప్సిబా, హెలెన్, భారతి, ప్రభావతి, జ్యోతి, లక్ష్మీ, అంజలి, వాసవి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ విజయ సునీతకు పలువురి శుభాకాంక్షలు



**మార్కాపురం టౌన్, మార్చి 31, ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లా నూతన మరియు మొట్టమొదటి మహిళా కలెక్టర్ విజయ సునీతను మంగళవారం పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. యం.ఆర్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు గుండారెడ్డి మల్లికార్జున రెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం జిల్లా నూతన కలెక్టర్ విజయ సునీతను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో యం.ఆర్.హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ ఏపీ రాష్ట్ర చీఫ్ కన్వీనర్ లక్ష్మీ నారాయణ, మార్కాపురం జిల్లా చైర్మన్ కిరణ్ కుమార్, ఎర్రగొండపాలెం వైస్ ప్రెసిడెంట్ కొల్లా శ్రీనివాస్, మార్కాపురం సభ్యులు అల్లూరి యాదవ్, మార్కాపురం జాయింట్ సెక్రటరీ శివ ప్రసాద్ తదితరులు ఉన్నారు.



**బిజెపి ఆధ్వర్యంలో...**

మార్కాపురం జిల్లా తొలి కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన విజయ సునీత కలెక్టర్‌ను మంగళవారం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ కమిటీ కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ సునీతకు పూలమొక్క మరియు మార్కాపురంలో పేరుగాంచిన పలకను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు శాసనాల సరోజిని, బొంతల కృష్ణ, జీవి రెడ్డి, అల్లి ఆకుల సుబ్బారావు, కడియం రామయ్య, పొట్టి సుబ్బారావు, గోళ్ళ సతీష్ కుమార్, నాగరాజు, కామేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## జీఎఫ్ఎల్ఎన్ పరీక్ష పోటీలో విద్యార్థుల ప్రతిభ



**కొనకనమిట్ల, మార్చి 31, ప్రభాతవార్త**

గ్యారెంటెడ్ ఫౌండేషన్ మండల స్థాయి పోటీల్లో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 1 నుంచి 5వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లీష్ పాఠ్యాంశాలలో అనర్గలంగా చదవటం, రాయటంలో ప్రత్యేక శిక్షణను 75 రోజుల పాటు ఆయా పాఠశాలల్లో నిర్వహించారు. గణితంలో కూడా చతుర్ధిఇ పక్రియలో మంచి ప్రావీణ్యం నేర్చారు. ఆ మూడు సబ్జెక్టులలో ప్రతిభ కనపరిచిన వారిని, ఉపాధ్యాయులను తల్లిదండ్రులను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సన్మానించారు. ఎంఈఓ1 , ఎంఈఓ-2 ఎస్‌కే డాంగే షరీఫ్, బరిగే నరసింహారావులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. మండల ఎంఎస్‌పీపీ శ్రీనివాసులరెడ్డి, సీహెచ్ శర్మ, ఎంవీ రమణ, హరిబాబు, విజయ శారధి, ప్రతిభ కనపరిచిన విద్యార్థులను సన్మానించారు.

## స్నేహ టిప్పర్ ఢీకొని చిన్నారి మృతి





**బల్లికురవ, మార్చి 31, ప్రభాతవార్త**

అప్పటి వరకు అల్లరి చిల్లరి మాటలతో తల్లిదండ్రులను ఆటపట్టిస్తూ వారి ఆనందానికి కారకుడైన ఓ చిన్నారి జీవితాన్ని టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం, అతి వేగం చిదిమి వేసింది. ఎస్సై కే.నాగరాజు కథనం ప్రకారం మండలంలోని వెలమావారిపాలెం పంచాయతీ పరిధిలోని చిన్న జమ్ములమడక గ్రామానికి చెందిన పరిమి పెరిడిపాల్(3) మంగళవారం మధ్యాహ్నం తన ఇంట్లో నుండి ఆటలాడుకుంటూ రోడ్డుపైకి వచ్చాడు. అదే సమయంలో వెలమావారిపాలెం నుండి గుండ్లకమ్మ నది వైపు వెళ్తున్న టిప్పర్ అతి వేగంగా వెళ్తూ రహదారిపై ఉన్న చిన్నారి పెరిడిపాల్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో చిన్నారి అక్కడికక్కడే మృతి చెందాడు. బాలుడిని గుద్ది ఆపకుండా వెళ్తున్న టిప్పర్‌ను గ్రామస్తులు అడ్డగించారు. డ్రైవర్‌కు దేహశుద్ది చేసి, స్థానిక పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించారు. స్నేహ గుత్తేదారు సంస్థకు చెందిన ఈ వాహనం రహదారి అభివృద్ధి పనులలో భాగంగా గ్రావెల్ ఇసుక, కంకర రవాణా చేస్తుంది. అద్దంకి నియోజకవర్గ వ్యాప్తంగా స్నేహ గుత్తేదారు సంస్థ రహదారి పనులను నిర్వహిస్తుంది. నిత్యం రోడ్డు, రహదారి అభివృద్ధి పనులలో పాల్గొనే టిప్పర్లు వాహన చోదకులు అతి వేగంగా నడుపుతూ నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుంటారు. రహదారిపై టిప్పర్లు వస్తున్నాయంటే ద్విచక్ర వాహనదారులు దడుచుకోవాల్సిందే. ప్రజలు భయపడినట్లే ఓ చిన్నారి జీవితం డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా మూడేళ్లకే ముగిసిపోయింది. బాలుడి తండ్రి చిన్న యేసయ్య ఫిర్యాదు మేరకు ఎస్సై నాగరాజు డ్రైవర్‌ను తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభల కోశాధికారిగా ఎంపికైన పారిశ్రామిక వేత్త శిద్దాకు ఘన సత్కారం



**సంతనూతలపాడు, మార్చి 31, ప్రభాతవార్త**

మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహా సభ కోశాధికారిగా ఎంపికైన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ శిద్దా సూర్య ప్రకాశరావును మంగళవారం నాడు సంతనూతలపాడు వాసవిక్లబ్, వాసవి మహిళాక్లబ్ ప్రతినిధులు కలిసి అభినందనలు తెలిపి సత్కరించారు. వాసవీ క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ వేమూరి నాగేంద్ర ప్రసాదరావు ఆధ్వర్యంలో వాసవిక్లబ్ నేతలు శిద్దాను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్, జిల్లా కోఆర్డినేటర్‌లు వేమూరి నగేంద్ర ప్రసాదరావు, గ్రంధి లక్ష్మీ, ప్రసాదరావులు వాసవి మహిళా క్లబ్ అధ్యక్షురాలు వేమూరి నాగమణి, వాసవీ క్లబ్ అధ్యక్షులు వేమూరి ఆంజనేయులు, వాసవి క్లబ్ గౌరవ అధ్యక్షులు వేమూరి వెంకట శేషారావు, వాసవి క్లబ్ కార్యదర్శి శిఖాకొల్లి రాజేష్, కోశాధికారి పామిడి సుధాకర్, వాసవి క్లబ్ ప్రతినిధి వేమూరి ప్రసన్న రాకేష్, జిల్లా ఆర్యవైశ్య సంఘం సహాయ కార్యదర్శులు చక్కా సుబ్బరాయుడు, గ్రంధి శరత్‌బాబు తదితరులు పాల్గొని శిద్దా సూర్య ప్రకాశ్‌రావును అభినందించిన వారిలో ఉన్నారు.

## దివ్యాంగులకు ఉచిత బస్సు పాస్‌లు అందజేత



**చిన్నగంజాం, మార్చి 31, ప్రభాతవార్త**

చిన్నగంజాం మండలం దివ్యాంగుల సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంద్రధనుస్సు వరాలలో భాగంగా దివ్యాంగుల శక్తి పథకం కింద ఉచిత బస్సు పాసులు ఇవ్వడానికి ముఖ్య అతిధిగా ఎంపీడీవో ధనలక్ష్మి హాజరయ్యారు. చీరాల ఆర్టీసీ డిపో తరుపున పి.రవికుమార్ హాజరయ్యారు. దీనిలో భాగంగా 100 మందికి బస్సు పాసులను అందజేయడం జరిగింది. ఈ బస్సు పాసుల వలన దివ్యాంగులు ఉచితంగా ప్రయాణం చేయవచ్చన్నారు. వారికి గార్డెన్‌గా ఉన్న వ్యక్తికి 50 శాతం రాయితీ కూడా ఇవ్వడం జరిగిందని, ఈ బస్సు పాస్ పొందాలంటే వారికి సదరం సర్టిఫికేట్ ఆధార్ కార్డు పాస్ ఫోటో ఫోన్ నంబరు 100డబ్బులు ఇవి డిపో వారికి సమర్పించినట్లయితే వారు పాస్‌లు ఇవ్వడం జరుగుతుంది. ఏపీఎం సుబ్బారావు మాట్లాడుతూ మండలంలో ఉన్న దివ్యాంగులు చీరాల డిపోకు పోకుండా మండల వెలుగు ఆఫీసు నందు పొందవచ్చని తెలియజేశారు. దీనిని మన చిన్నగంజాం మండలంలో ఉన్నటువంటి దివ్యాంగులు అందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు. ఎంపీడీవో మాట్లాడుతూ చిన్నగంజాం మండలంలో దివ్యాంగుల సమాఖ్య చేస్తున్నటువంటి కృషి మరువలేనిదని అన్నారు. అందరికి మంచి సేవా కార్యక్రమం చేయటం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షులు విశ్రాంతమ్మ వేణు, హనుమంతు, చిట్టిబాబు, సురేష్, సీసీలు వెంకటస్వామి, మాధవి, శ్రీలక్ష్మీ పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం



**చీరాల, మార్చి 31, ప్రభాతవార్త**

అన్నదానంతోనే మనిషి సంతృప్తి చెందుతాడని, దానికి మించిన ఆనందం మరొకటి లేదని బట్ట మోహన్‌రావు పుష్పవల్లి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ బట్ట మోహన్‌రావు తెలిపారు. మండలంలోని దేవాంగపురి పంచాయతీలోని గంగా భ్రమరాంబ సమేత నాగలింగేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం మిలిటరీ శంకరరావు 13వ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 60 మందికి అన్నదానం చేశారు. బట్ట శంకరరావు సతీమణి సుగుణ ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గుత్తి పరంజ్యోతి, సీతారామయ్య, బాలకృష్ణ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమం



**వేటపాలెం, మార్చి 31, ప్రభాతవార్త**

రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు చీరాల డీఎస్పీ, బాపట్ల జిల్లా ఎస్పీ సూచనల మేరకు కాలువ సెంటర్, స్ట్రైట్ కట్ జంక్షన్ వద్ద వేటపాలెం ఎస్సై, సిబ్బంది హెల్మెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రమాదాల సమయంలో ప్రాణాపాయం నుంచి రక్షణ పొందేందుకు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిర్లక్ష్యం ప్రాణాలకు ముప్పు కలిగిస్తుందని హెచ్చరించారు. అలాగే వాహనదారులు వేగ పరిమితులు పాటిస్తూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి

**- గిద్దలూరు, కొమరోలు పోలీస్ స్టేషన్‌ల తనిఖీలో జిల్లా ఎస్పి వి హర్షవర్ధన్ రాజు**





**గిద్దలూరు, మార్చి 31, ప్రభాతవార్త**

ట్రాఫిక్ నివారణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా ఎస్పి వి హర్షవర్ధన్ రాజు తెలిపారు. మంగళవారం ఆయన నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్‌లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గిద్దలూరు రూరల్ సర్కిల్ కార్యాలయం, గిద్దలూరు, కొమ్మరోలు పోలీస్ స్టేషన్‌లను సందర్శించి పోలీస్ స్టేషన్‌లో నిర్వహించే పలు రికార్డులను పరిశీలించారు. నమోదైన కేసులపై ఆరా తీశారు. వృత్తి నైపుణ్యత, సాంకేతికత జోడించి ఇంకా మెరుగైన పోలీసింగ్ చేయాలని సిబ్బందికి సూచించారు. చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, క్రికెట్ బెట్టింగ్‌లపై ప్రత్యేకంగా నిఘా ఉంచినట్లు తెలిపారు. పోలీసు స్టేషన్ నిర్వహణ, పరిసర ప్రాంతాలు, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ పరిధిలో నేర, శాంతి భద్రతల పరిస్థితి గురించి, ఎక్కువగా జరిగే నేరాలపై అధికారులను ఆరా తీశారు. రోడ్డు ప్రమాదాల నివారణ, దొంగతనాల కట్టడి, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారని, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని, పాత నేరస్థులపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. పాత పెండింగ్ కేసులు పురోగతి, దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నది మొదలగు అంశాలను గూర్చి ఆరా తీసి సదరు కేసుల ఛేదింపునకు దోహదపడే దర్యాప్తు విధానాలపై పోలీసులకు ఎస్పీ పలు సూచనలు చేశారు. స్టేషన్లో నిర్వహించే రికార్డ్స్ పెండింగ్ లేకుండా సక్రమంగా నిర్వహించాలని, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు మరియు ప్రాపర్టీని కోర్టు అనుమతితో డిస్పోసల్ చెయ్యాలని ఆదేశించారు. దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా పగలు, రాత్రి ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రతిరోజు వాహనాలు తనిఖీ చేయాలని, ప్రైవేటు బస్సుల్లో సేఫ్టీ మెజర్మెంట్ క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. క్రికెట్ బెట్టింగ్లపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. కొత్త చట్టాల ప్రకారం ఎప్పటికప్పుడు వెబ్ అప్లికేషన్స్ అప్‌డేట్ లో ఉంచుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, గ్యాంబ్లింగ్ తదితర నేరాలు జరగకుండా గట్టిగా చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరగాళ్ల ఉచ్చులో ప్రజలు పడకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని క్రైమ్ రేటును మరింత తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పీ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్, రూరల్ సీఐ రామకోటయ్య, కంభం సిఐ మల్లికార్జునరావు, కొమ్మరోలు ఎస్సై నాగరాజు సిబ్బంది ఉన్నారు.

### జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన ముత్యాల నారాయణరెడ్డి, డబల్‌రెడ్డిలు





**సీఎస్‌పురం, మార్చి 31, ప్రభాతవార్త**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మంగళవారం తాడేపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉమ్మడి ప్రకాశం జిల్లాప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణ రెడ్డి, అయ్యలూరివారిపల్లి నాయకులు గోడపరెడ్డి తిరుపతిరెడ్డి, డబల్‌రెడ్డి, పలువురు కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు బొకే అందజేసి మండలంలో వైఎస్సార్‌సీపీ పరిస్థితుల, ప్రస్తుత టీడీపీ పాలకుల నైజంపై వివరించారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ బలోపేతానికి వచ్చే ఎన్నికల్లో కనిగిరి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ విజయానికి అంకితభావంతో పని చేయాలని సూచించినట్లు తెలిపారు.

### జీఎఫ్ఎల్ఎన్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం



**హనుమంతునిపాడు, మార్చి 31, ప్రభాతవార్త**

మండలంలోని వివిధ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన జీఎఫ్ఎల్ఎన్ పోటీలు ఘనంగా ముగిశాయి. మంగళవారం మండల కేంద్రమైన హనుమంతునిపాడు జడ్పీ హైస్కూల్ నందు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.నరసింహారావు ఆధ్వర్యంలో మండల స్థాయిలో విద్యార్థులకు జీఎఫ్ఎల్ఎన్ పోటీలు నిర్వహించారు. ఇందులో పెద్ద ముప్పాళ్లపాడు ఎంపీపీఎస్ పాటశాల 1వ తరగతి విద్యార్థి జి.భాగ్యలక్ష్మీ, రెండవ తరగతి ఎం.గగన వెంగపల్లి ఎంపీపీఎస్ పాఠశాల, మూడవ తరగతి వైఎస్ సమంత ఎంపీపీఎస్ పాఠశాల కూటాగుండ్ల, నాల్గవ తరగతి సీహెచ్ నాగరితిక పెద్ద దాసళ్లపల్లి, ఎంపీపీ ఎస్ పాఠశాల, చిన్న ముప్పాళ్లపాడు జడ్పీ హైస్కూల్ ఐదవ తరగతి బి.పవన్ చంద్ర మొదటి స్థానంలో గెలుపొందారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతి మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల విద్యాశాఖ అధికారులు గుర్రం పెద్దిరాజు, ఎస్.రమణయ్యలు పాల్గొని గెలుపొందిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ మండల స్థాయి నుండి నేడు నిర్వహించే జిల్లా స్థాయి పోటీలలో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్ఎంటీలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కందుల



**మార్కాపురం, మార్చి 31, ప్రభాతవార్త**

నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాకు తొలి కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం విజయ సునీతను మంగళవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్‌లో జరిగిన ఈ సమావేశంలో జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం, పరిపాలనలో చేపట్టాల్సిన ప్రాధాన్యతలపై ఇద్దరూ చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ కొత్త జిల్లాగా రూపుదిద్దుకున్న మార్కాపురం సమగ్ర అభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ మౌలిక వసతులు, తాగునీటి సమస్యలు, విద్యా మరియు వైద్య రంగాల అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. కలెక్టర్ ఎం విజయ సునీత మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పారదర్శక పరిపాలన అందించడమే తన ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, కొత్త జిల్లాకు ఆదర్శంగా నిలిచేలా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

## చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు ఘన శ్రీకారం

**- ఏప్రిల్ 1 నుంచి అంగరంగ వైభవంగా వేడుకలు**





**మార్కాపురం, మార్చి 31, ప్రభాతవార్త**

మార్కాపురం పట్టణంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారి ఆలయంలో బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏప్రిల్ 1వ తేదీ నుండి ఏప్రిల్ 19వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఏప్రిల్ 2వ తేదీ వేకువజామున స్వామివారి కళ్యాణం శాస్త్రోక్తంగా జరగనుందని తెలిపారు. అదనంగా బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ రోజుల్లో స్వామివారు భక్తులకు వాహన సేవల ద్వారా దర్శనం ఇస్తారని, ఈ దృశ్యాలు భక్తులకు కన్నుల పండుగగా నిలుస్తాయని పేర్కొన్నారు. మార్కాపురం పట్టణం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

### బ్రహ్మోత్సవాల భద్రతకు ప్రత్యేక రెస్పాన్స్ టీమ్‌తో ప్రత్యేక బందోబస్తు

**- బ్రహ్మోత్సవాల భద్రతా ఏర్పాట్లను పరిశీలనలో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు**





**రాచర్ల, మార్చి 31, ప్రభాతవార్త**

శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో పోలీస్ సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అదనంగా ప్రత్యేక రెస్పాన్స్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పి హర్షవర్ధన్ రాజు తెలిపారు. మండలంలోని జెపిచెరువు అటవీప్రాంతంలో వెలసియున్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి దేవస్థానాన్ని సందర్శించారు. ఏప్రిల్ 2 నుండి 5 వరకు జరిగే ఈ బ్రహ్మోత్సవాలలో పూజా కార్యక్రమాలు, కళ్యాణం, తెప్పోత్సవం, రథోత్సవం, సందర్భంగా చేపట్టిన భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాలయ పరిసరాలు, ప్రవేశ మార్గాలు, రథం వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యలు, బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను సమీక్షించారు. పోలీస్ అధికారులతో పాటు ఆలయ కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పి హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ శ్రీ నెమలి గుండ్ల రంగనాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో పోలీస్ సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదనంగా ప్రత్యేక రెస్పాన్స్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ట్రాఫిక్‌కు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని, బయటి ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యాలు కల్పించామని చెప్పారు. భక్తులు పోలీస్ వారికి సహకరించి, వారి సూచనలను పాటించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. రథోత్సవం సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. అదనంగా ప్రత్యేక రెస్పాన్స్ టీమ్స్‌ను సిద్ధంగా ఉంచి, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిబ్బంది విధుల్లో అప్రమత్తతతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డీఎస్పీ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, డిసిఆర్బిసిఐ దేవ ప్రభాకర్, గిద్దలూరు రామకోటయ్య, కంభం సీఐ మల్లికార్జున, రాచర్ల ఎస్సై పి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ మన ఊరు మన జెండా ఏర్పాటు



**గిద్దలూరు, మార్చి 31, ప్రభాతవార్త**

బీజేపీ నాయకులు జాతీయ రాష్ట్ర జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుల ఆదేశాల మేరకు పార్టీ ఆవిర్భావం రోజు ఏప్రిల్ 6వ తేదీ సందర్భంగా ప్రతి మండల కేంద్రములో పార్టీ జెండాల దిమ్మెల ఏర్పాటు చేయాలని గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి శెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణములో నాలుగు ప్రదేశాల లో ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కమీషనర్ రమణ బాబుకు పార్టీ నాయకులతో కలసి వినతి పత్రము అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ డాక్టర్ జెవి నారాయణ, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాశి వెంకట రామాంజనేయులు, సీనియర్ నాయకులు పిడతల రమేష్ రెడ్డి, బాదుల్ల, కొప్పుల నరసింహులు, మట్టేమల్ల పుల్లయ్య, కె చెంద్రమోహన్, బీజేవైఎం సంతోష్ వాపురం రవి కుమార్, జనార్దన్, వీర చక్రం, సుబ్రహ్మణ్యం, కొప్పరపు వెంకటేశ్వర్లు, మునగ నూరి రామకృష్ణ పాల్గొనడం జరిగింది.

### జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు, మార్చి 31 ,ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లా కలెక్టరేట్‌లో నూతనంగా జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎం. విజయ సునీతను గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన జిల్లాగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్‌కు ఎమ్మెల్యే ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

**రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం :**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన రాచర్ల మండలం, జేపీ చెరువు పంచాయతీ పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు కలెక్టర్‌ను ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. ఏప్రిల్ 2, 3, 4, 5 తేదీలలో ఈ ఉత్సవాలు వైభవంగా జరగనున్నాయని వివరించారు. ఈ సందర్భంగా శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామివారి చిత్రపటాన్ని కలెక్టర్ ఎం విజయసునీతకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అందజేశారు.

## జిఎఫ్ఎల్ఎన్ పరీక్షలో ప్రతిభ చూపిన ఆకాంక్ష



**కంభం, మార్చి 31 ప్రభాతవార్త**

కంభం మండలంలోని తురిమెళ్ళ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎస్ఆర్ లో చదువుతున్న రెండో తరగతి విద్యార్థిని గొట్టె ముక్కల ఆకాంక్ష (తండ్రి: చిన్న వెంకటేశ్వరరావు) జిఎఫ్ఎల్ఎన్ పరీక్షలో మండల స్థాయిలో ప్రథమ బహుమతి సాధించింది. ఆమె ప్రతిభకు గుర్తింపుగా ఏప్రిల్ 1వ తేదీ నిర్వహించబడే జిల్లా స్థాయి పరీక్షకు హాజరుకానుంది. ఈ సందర్భంగా ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు సిఆర్‌పిలు విద్యార్థిని ఆకాంక్షను అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు సాధించాలని ఆకాంక్షించారు.

8_8.qxd 4/1/2026 12:26 AM Page 1



# నిరుద్యోగులకు న్యాయం ఎప్పుడూ..?

**- ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ డిమాండ్**



**కనిగిరి, మార్చి 31, ప్రభాతవార్త**
రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్యలపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో యువజన, విద్యార్థి సంఘాలు ఆర్డీవో కార్యాలయాన్ని ఆశ్రయించారు. మంగళవారం కనిగిరిలోని ఆర్డీవోకు 11 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోతల ప్రభాకర్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న సుమారు 99 వేల ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీచేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు భృతి ఇస్తానని ఇచ్చిన హామీ అమలు కాలేదని విమర్శించారు. ప్రతి ఏడాది ఉద్యోగాల క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత విడుదల చేసిన క్యాలెండర్ నిరుద్యోగులకు న్యాయం చేయలేదని పేర్కొన్నారు. పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న 19 వేల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, ఉద్యోగాలకు గరిష్ట వయోపరిమితి 35 సంవత్సరాలకు పెంచాలని కోరారు. అలాగే వాలంటీర్లకు రూ.10వేలు వేతనం ఇస్తామని హామీ ఇచ్చి, ప్రస్తుతం వారిని విధుల నుండి తొలగించడం అన్యాయమని విమర్శించారు. ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టులను తిరిగి భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను నిలిపివేయాలని, ఆర్టీసీ సహా ఇతర ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పేద నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఉచిత చదువు కేంద్రాలు, చదువు సామాగ్రి అందించాలని సూచించారు. అలాగే ఏపీ బేవరేజెస్ రైస్ వాహనాల్లో పనిచేస్తున్న కార్మికులను తొలగించడం అన్యాయని, వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని కోరారు. విద్యుత్,దేవాదాయ, ఉపాధి మార్పిడి, వ్యవసాయశాఖలలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మాచపల్లి పూర్ణచంద్రరాజు, సీహెచ్ పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కాలం తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి

**- మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య**



**దర్శి, మార్చి 31, ప్రభాతవార్త**
దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశం మున్సిపల్ కౌన్సిల్లు అధికారులు పాల్గొన్నారు. రానున్న వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని బస్టాండ్ సెంటర్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జరుగనున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. అనంతరం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అంటు వ్యాధులు, విష జ్వరాలు ప్రభలకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రతి వార్డులలో మురుగునీరు లేకుండా చూడాలని బ్లీచింగ్‌ను చల్లాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఇన్‌చార్జి కమీషనర్ శ్రీరామమూర్తి, వార్డు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## సమస్యలపై వినతిపత్రం అందజేసిన వార్డు కౌన్సిలర్ బాబురావు



**దర్శి, మార్చి 31, ప్రభాతవార్త**
దర్శి మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నందు ఉన్న పొదిలి రోడ్డు బస్టాండ్ నందు బస్సు షెల్టర్ లేక ప్రజలు ఎండకు ఇబ్బంది పడుతున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ 5వ వార్డు కౌన్సిలర్ తుళ్లూరి బాబురావు మంగళవారం జరిగిన మున్సిపల్ మీటింగ్‌లో ఆ ప్రాంతంలో లైంటింగ్‌ను మంచినీటి సదుపాయం కల్పించాల్సిందిగా మున్సిపాలిటీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యకి, ఇన్‌చార్జి కమీషనర్ శ్రీరామ్మూర్తికి వినతిపత్రం అందజేశారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



**దర్శి, మార్చి 31, ప్రభాతవార్త**
దర్శి మండలం తూర్పు వీరాయపాలెం గ్రామంలో మంగళవారం సాయంత్రం టీడీపీ నాయకులు ముళ్లమూరి శ్రీనివాసరావు- రమణల కుమార్తె ముళ్లమూరి వెంకట కోటయ్య సోదరి వివాహ శుభ కార్యక్రమంలో పాల్గొని నూతన వధువు గౌతమిని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన దర్శి టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ. వారితో పాటు ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శి పట్టణ టీడీపీ అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ, సానె సుబ్బయ్య, నాగేశ్వరరావు, కొండలు, సుబ్బ నరసయ్య, ముప్పరాజు వెంకటేశ్వర్లు, బోడపాటి సూరిబాబు, గ్రామ టీడీపీ నాయకులు ఉన్నారు.

## జీ-ఎఫ్‌ఎల్‌ఎన్ కాంపిటేషన్



**దర్శి, మార్చి 31, ప్రభాతవార్త**
దర్శి మండలం ఎంఈఓ కార్యాలయం నందు లెవల్ జీ-ఎఫ్‌ఎల్‌ఎన్ కాంపిటేషన్‌కి కాంప్లెక్స్ లెవల్‌లో గెలుపొందిన విద్యార్థులకు కంపిటేషన్లు జరపడం జరిగింది. ఈ కాంటిటేషన్‌కి విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండల స్థాయి కాంపిటేషన్‌లో గెలుపొందిన స్కూల్ యొక్క విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు బహుమతులు ప్రధానం చేసి శాలువాతో సత్కరించారు. అనంతరం కాంపిటేషన్‌కి వచ్చిన వారికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-1 కే.మాలకొండయ్య, ఎంఈఓ-2 బి.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి

**- దర్శి ఐసీడీఎస్ ప్రాజెక్టు వద్ద ధర్నా**



**దర్శి, మార్చి 31, ప్రభాతవార్త**
అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు తాండవ రంగారావు అన్నారు. మంగళవారం దర్శి ఐసీడీఎస్ ప్రాజెక్టు వద్ద అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నాయకురాలు ఆదిమూలపు జయమణి అధ్యక్షతన జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు అధికారంలోకి వస్తే వేతనాలు పెంచుతామని చంద్రబాబునాయుడు, లోకేష్, తెలుగుదేశం నాయకులందరూ అంగన్‌వాడీల సమ్మె, యువగళం పాదయాత్రలలో హామీ ఇచ్చారని ఇప్పుడు హామీ అమలు చేయలేదని, వినతిపత్రాన్ని దర్శి ప్రాజెక్టు సీడీపీవో ఆర్.ప్రమీళకు అందించారు. ఈ ధర్నాలో అంగన్‌వాడీ యూనియన్ దర్శి, కురిచేడు, దొనకొండ, ముండ్లమూరు, తాళ్లూరు నాయకులు గుళ్ళపల్లి శివకుమారి, కండెల అనిత, బోయలపల్లి స్వర్ణలత, లక్ష్మీ, సందు మల్లేశ్వరి, కొండమ్మ, చైతన్య భారతి, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## పౌరహక్కుల దినోత్సవం మొక్కుబడిగా నిర్వహించడంపై దళిత నాయకుల అసంతృప్తి



**దర్శి, మార్చి 31, ప్రభాతవార్త**
దర్శి మండలం తూర్పు వీరాయపాలెంలో ఎస్సీ మాలపల్లిలో పౌరహక్కుల దినోత్సవ సభ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమైన మండల అధికారులు రాకపోవడం, క్రింది గ్రామ స్థాయి అధికారులను పంపించి పౌర హక్కుల దినోత్సవం సభను మొక్కుబడిగా నిర్వహించడం వలన ప్రభుత్వ లక్ష్యం నెరవేరటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందటం లేదని, అందువల్ల పిల్లలు బడి మానేసి బేల్దారి పనులకు పోతున్నారని దళితులు ఆవేదన వ్యక్తం చేశారు. చరవాణిలో మండల ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వచ్చి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కూచిపూడి మోషే, ఎస్‌డబ్ల్యూఓ ఆదిలక్ష్మీ, ఏఎస్సై జగన్నాథం, వెంకటేశ్వర్లు, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ తాండవ కొండలు, వీఆర్వో జకరయ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుప్తా జన్మదిన వేడుకలు



**అద్దంకి ,మార్చి 31,ప్రభాతవార్త**
బాపట్ల జిల్లా వైఎస్‌ఆర్‌సిపి వాణిజ్య విభాగ అధ్యక్షులు గునుపూడి రఘురామగుప్తా, 52వ జన్మదిన కార్యక్రమం మంగళవారం స్థానిక మీసేవా కార్యాలయ అవరణలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కేక్‌కట్‌చేసి, పలువరు రఘురామగుప్తాకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కనమర్లపూడి శ్రీనివాసరావు, పూనూరు కిషోర్, సోనీ, సుధాకరరెడ్డి, కొండలు, గోపు శ్రీను, లక్ష్మణ్, తదితరులు వున్నారు.

## యూనివర్సిటీ ఫలితాల్లో ఎంఎన్‌ఎం విద్యార్థుల జయహో

**టాపర్లతో మెరిసిన కనిగిరి**





**కనిగిరి, మార్చి 31, ప్రభాతవార్త**
ఆంధ్రకేసరి యూనివర్సిటీ నవంబర్ 2025లో నిర్వహించిన మూడవ సెమిస్టర్ డిగ్రీ ఫలితాల్లో ఎంఎన్‌ఎం కళాశాల విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. వివిధ విభాగాల్లో అగ్ర స్థానాలు సాధించి కళాశాలకు పేరు ప్రతిష్ఠలు తీసుకువచ్చారు. బ్యాచిలర్ ఆఫ్ వోకేషనల్ అగ్రికల్చర్ విభాగంలో షేక్ గుడిపాటి నజ్మా 9.17 గ్రేడ్ పాయింట్లతో యూనివర్సిటీ ఫస్ట్‌గా నిలిచింది. బీఎస్సీ(జువాలజీ)లో దోగుపర్తి నాగూర్ బి 8.85 పాయింట్లతో టౌన్ ఫస్ట్‌గా నిలిచింది. బీఎస్సీ(బోటనీ)లో గుండా బత్తిన మహేష్ 8.74 పాయింట్లతో టౌన్ ఫస్ట్‌గా నిలిచాడు. బీసీఏ విభాగంలో లోకా వెంకట సుమశ్రీ 8.34 పాయింట్లతో బీకాం కంప్యూటర్స్‌లో అంబటి దివ్య 8.31 పాయింట్లతో, బీఎస్సీ కంప్యూటర్స్‌లో కాకునూరి నాగభారతి 8.15 పాయింట్లతో టౌన్ ఫస్ట్ స్థానాలు దక్కించుకున్నారు. బీఏ ఎకానామిక్స్‌లో కామిరెడ్డి బాబు 7.48 పాయింట్లు, బీఏ హిస్టరీలో గోనలత 7.32 పాయింట్లు, బీఏ పాలిటిక్స్‌లో చిలకా ప్రణవి 7.27 పాయింట్లతో టౌన్ ఫస్ట్‌గా నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.మస్తానమ్మ, కరస్పాండెంట్ ఏలూరి సుబ్బారావు, విద్యార్థులను అభినందిస్తూ వారి కృషి, అధ్యాపకుల మార్గదర్శకత వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

## గాజులపాలెం యుపిహెచ్‌సిలో డిఎంహెచ్‌ఒ సమీక్ష



**అద్దంకి ,మార్చి 31,ప్రభాతవార్త**
జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి టి.వెంకటేశ్వర్లు మంగళవారం అద్దంకి పట్టణంలోని గాజులపాలెంలోగల యుపిహెచ్‌సిలో నియోజకవర్గ స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పటల్ యొక్క పనితీరు, ర్యాకింగ్, మెటర్నల్ హెల్త్, ఎలక్ట్రిక్ హెల్త్ రికార్డు వంటి అంశాలపై సమీక్షించారు. గర్భిణీలు, పిల్లల వైద్యసేవల గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ప్రతి 15రోజులకు ఒకసారి నియోజకవర్గ స్థాయిలో సమీక్షా సమావేశం వుంటుందని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో పలువురు వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు అద్దంకిలో మంత్రి పర్యటన వివరాలు



**అద్దంకి ,మార్చి 31,ప్రభాతవార్త**
రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం ఉదయం 9:30 గంటలకు, అద్దంకి మండలం, పేరాయపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ, 33/11 సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. 10:30 గంటలకు మోదేపల్లి గ్రామంలో కమ్యూనిటీ హాల్, సిసి రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం11:30 గంటలకు కుంకుబాడు గ్రామంలో కమ్యూనిటీ హాల్, సిసి రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12:30 గంటలకు తిమ్మాయపాలెం గ్రామంలో స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 1:00 గంటకు అద్దంకిలోని యస్.వి కన్వెన్షన్ లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన క్యాంపు కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఎస్‌టి మహిళలు



**అద్దంకి ,మార్చి 31,ప్రభాతవార్త**
అద్దంకి పట్టణం 7వ వార్డు ఏకలవ్యనగర్‌కు చెందిన ఎస్.టి. ఎరుకుల కులానికి చెందిన 25మంది మహిళలు తమ బంగారం, వెండి తనఖాపెట్టి అప్పు తీసుకున్నామని, అప్పుతీర్చినా తమ బంగారం తిరిగి ఇవ్వడం లేదని, జిల్లా కలెక్టర్ పి.రాజబాబుకు విన్నవించారు. స్థానిక చిల్లరు కొట్టు వ్యాపారి రామాంజనేయులుని ఎన్నిసార్లు అడిగినా తమకు బంగారం ఇవ్వడం లేదని, చెప్పడంతో స్థానిక ఆర్‌డిఒని సంబంధిత విషాయాన్ని పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో తంగిరాల వెంకటేశ్వర్లు, బాధిత మహిళలు దాసరి అంజమ్మ, మంగమ్మ, సువార్త, వెంకటమ్మ, శాంతమ్మ, నాంచారమ్మ, తదితరులు వున్నారు.

# కలెక్టర్‌ను కలిసిన టిడిపి నేతలు

**- 986,1096 సర్వే నంబర్ల సమస్యను పరిష్కరించాలని వినతి**





**అద్దంకి , మార్చి 31, ప్రభాతవార్త :**
అద్దంకి పట్టణంలోని అన్నా క్యాంటిన్ ఎదురుగా వున్న నివాసగృహాలకు సంబంధించి, 15ఏళ్ళ క్రితం రెవిన్యూ అధికారుల తప్పిందం వలన సర్వేనంబరు 986/1ఎ, యు 5.25 ఎకరాల భూమి కమలేశ్వర మాన్యంగా నమోదు అయిన నేపద్యంలో సంబంధిత విషయాన్ని పరిశీలించి, తగు న్యాయం చేయాలని,అదేవిధంగా సర్వేనంబరు 1096లో యు.12.00 ఎకరాల భూమి ధర్మతోపుగా నమోదైన విషయాన్ని కూడ పరిశీలించాలని టిడిపి నేతలు కలెక్టర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు.అదే విధంగా ఆర్‌డిఒ జాన్సన్ కూడ ఈ నేతలు కలిసి సమస్యను వివరించారు. అటు కలెక్టర్ ఇటు ఆర్‌డిఒను కలిసిన వారిలో టిడిపి సీనియర్ నేతలు గార్లపాటి శ్రీనివాసరావు, రంగిశెట్టి సాంబశివరావు,(లహరి)లు వున్నారు.

## వైఎస్‌ఆర్‌సీపీ బలోపేతమే లక్ష్యం

**- అద్దంకి వైసిపి ఇన్‌చార్జిడాక్టర్ చింతలపూడి**



**అద్దంకి , మార్చి 31, ప్రభాతవార్త**
గుంటూరు నగరంలోని శ్రీ కన్వెన్షన్ హాలులో మంగళవారం వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ స్థాయి కీలక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం పార్టీ రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వై.వి. సుబ్బారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలకు చెందిన ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ వైఎస్‌ఆర్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ అశోక్ కుమార్ చింతలపూడి పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గ రాజకీయాల పై తన గళాన్ని వినిపించారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు త్వరలోనే గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి కమిటీల నియామకాన్ని పూర్తి చేయాలని నిర్ణయించారు.ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా సమస్యలను ఎండగట్టాలని, ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేయాలని నిర్ణయించారు.ఓటర్ల జాబితాలో జరుగుతున్న మార్పులు, చేర్పులపై ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చూడాలని అన్నారు .రానున్న ఎన్నికల దృష్ట్యా పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలు, నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లు వంటి అంశాలపై చర్చించారు.అద్దంకి నియోజకవర్గంలో పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతామని, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు.

# అద్దంకి బస్టాండ్‌ను పరిశీలించిన కలెక్టర్

**- కొత్త బస్టాండ్ నిర్మాణానికి ప్రతిపాదనలు**





**అద్దంకి , మార్చి 31, ప్రభాతవార్త :**
ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల కల్పనే లక్ష్యంగా అద్దంకి ఆర్టీసీ బస్టాండ్ నిర్వహణపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. మంగళవారం ఆయన అద్దంకిలోని బస్టాండు ప్రాంగణాన్ని పరిశీలించారు. ఇందులోని పార్కింగ్, వాణిజ్య దుకాణాలు,టాయిలెట్లు,త్రాగునీటి సౌకర్యాలను పరిశీలించారు. టాయిలెట్ల సంఖ్యను పెంచాలని, దుకాణాల నిర్వహణలో క్రమపద్ధతి ఉండాలని, నిర్ణీత ధరలకు మించి వస్తువులను విక్రయించకుండా పర్యవేక్షించాలని కలెక్టర్ చెప్పారు.కాగా,ఆర్టీసీ ఆర్ఎం జి.సత్యనారాయణ వీటికి సంబంధించిన వివరాలను కలెక్టరుకు వివరించారు.ఈ ప్రాంగణంలో కొత్త బస్టాండ్ నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఈ ప్రతిపాదనలు త్వరగా ఆమోదం పొందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఆర్టీసీ డిపో మేనేజర్ రామ్మోహన్ రావు, సూపర్వైజర్ ఫణి కుమార్, ఆర్డీవో జాన్సన్, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, తహసిల్దార్ శ్రీచరణ్, ఇతర అధికారులు ఉన్నారు.

## ఏపీసీపీడీసీఎల్, నెడ్ క్యాప్ అధికారులతో మంత్రి సమీక్ష



**అద్దంకి, మార్చి 31, ప్రభాతవార్త**
ఏపీసీపీడీసీఎల్, నెడ్ క్యాప్ అధికారులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమీక్షించారు. పీఎం సూర్యఘర్, ఆర్డీఎస్ఎస్,అగ్రికల్చర్ కనెక్షన్లు,లో ఓల్టేజ్ సమస్యలపై ఎస్సీ,ఎస్టీలకు ఉచితంగా పీఎంసూర్యఘర్ అమలు చేస్తున్నాం, అధికారుల సమన్వయంతో మంజూరు చేసిన 6లక్షల కనెక్షన్లు పూర్తి చేయాలని మంత్రి సూచించారు. నాణ్యతను దృష్టిలో ఉంచుకొని సూర్యఘర్ పనులు పూర్తికి చర్యలు చేపట్టాలి, సోలార్ ప్యానెల్స్ వినియోగంపై వినియోగదారులకు అవగాహన కల్పించాలని సూచించారు.ఆర్డీఎస్ఎస్ పనుల త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు మంత్రి గొట్టిపాటి ఆదేశించారు.పీఎం కుసుమ్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు మంత్రి గొట్టిపాటి సూచించారు.భూ కేటాయింపులపై కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలని మంత్రి గొట్టిపాటి సీపీడీసీఎల్ పరిధిలో పెండింగ్‌లో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను మంజూరు చేయాలని ఆదేశించారు.ప్రతీ నియోజక వర్గంలో ఒక గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్ గా తీర్చిదిద్దాలి గ్రామాల్లో ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనాలను అరికట్టాలని అధికారులను అదేశించారు.గ్రామాల్లో లో ఓల్టేజ్ సమస్యలు లేకుండా చూడాలని, లోఓల్టేజ్ ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించిన అధికారులు 90 శాతానికి వినియోగదారులసంతృప్తి స్థాయిని పెంచాలని అధికారులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు.

## శ్రీ హరిహరక్షేత్రంలో అట్టహాసంగా ప్రారంభమైన వార్షికోత్సవ వేడుకలు

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు**

**- పాల్గొన్న శిద్దా పాండురంగారావు దంపతులు,**

**- శిద్దా సుధాకర్ దంపతులు.శిద్దా సురేష్ దంపతులు**







**చీమకుర్తి, మార్చి 31, ప్రభాతవార్త**
హరిహర క్షేత్రం ప్రతిష్ఠించి 19 సంవత్సరాలు పూర్తి చేసుకొని 20 వ వార్షికోత్సవంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆగమ విశారద కృష్ణశర్మ బృందం మంగళవారం సాయంత్రం వార్షికోత్సవ వేడుకలు తొలి రోజు ఘనంగా నిర్వహించారు. వేద పండితుల నిర్వహణలో గోపూజ,బ్రాహ్మణ అనుజ్ఞ జ్యోతి ప్రజ్వలన, మహా గణపతి పూజ, క్షేత్ర ప్రతిష్ఠిత దేవతామూర్తులకు పంచ వింశతి కలశ స్నపన అనంతరము తత్త దేవతా మూల మంత్ర హవన పూర్వకముగా ప్రాయశ్చిత్త హోమములు నిర్వహించారు. మహాగణపతి, విష్వక్సేన ఆరాధనలు, పుణ్యా హవాచన, పంచగవ్యప్రాసన మార్జనలు,రక్ష సూత్రధారణ, ఆచార్య రుత్విజవరణలు,విహిత మంటపార్చన, మృత్సంగ్రహణము, అంకురా రోహణ, ప్రధాన దేవతా వాహనాదులు, సర్వతో భద్ర మండప ఆవాహన, ప్రధాన కలశ స్థాపన,అగ్నిమధన, అగ్ని ప్రతిష్ఠ,శ్రీ చక్ర నవర్చన,మహా విద్యా పారాయణ, చండి సప్త సతి పారాయణ హవనాదులు, శ్రీ సుదర్శన మన్యు సూక్త హవనాదులు నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు, వేద పండితులు శిద్దా రాఘవరావు దంపతులకు మంగళ వాయిద్యాలు,వేద మంత్రాలతో పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అనంతరం శిద్దా రాఘవ రావు దంపతులు, సుధీర్ కుమార్ కుటుంబ సభ్యులతో కలసి క్షేత్రంలో కొలువైఉన్న సర్వ దేవతా మూల విరాట్టులకు,గో మాతకు విశేష పూజలు నిర్వహించారు.20 వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ హరిహర క్షేత్రం సర్వాంగ సుందరంగా అలంకరించారు.ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా మూల విరాట్టులకు విశేషపూల అలంకారాలు,విద్యుత్ దీపాలు, మామిడి తోరణాలతో శోభాయమానంగా తీర్చి దిద్దారు.ఆధ్యాత్మిక వాతావరణ శోభతో శ్రీ హరిహర క్షేత్రం నెలకొందిహరిహర క్షేత్రం 20వ వార్షికోత్సవం సందర్భంగా మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ప్రముఖ వేద పండితులు ఆగమ విశారద కృష్ణశర్మ నిర్వహణలో అయ్యప్పస్వామి మహా పడి పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు .సాక్షియాత్తూ శబరిమల సన్నిదానం తలపించె రీతిలో అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామి శరణం అయ్యప్ప స్వామి శరణ ఘోషతో శ్రీ హరిహర క్షేత్రం శబరిమలను తలపించింది.మహా పడి భజన అనంతరం మాజీమంత్రి శిద్దా రాఘవరావు మాట్లాడుతూ శ్రీ హరిహర క్షేత్రం 20 వ వార్షికోత్సవం . దేవ దేవుని ఆశీస్సులతో వార్షికోత్సవం రెండవ రోజు అనేక విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూన్నట్లు తెలిపారు.దేవ దేవుని అనుగ్రహముతో విశేష పూజా కార్యక్రమాలకు అంకురార్పణ చేసినట్లు తెలిపారు. శివ కేశవులు కొలువై ఉన్న శ్రీ హరి హర క్షేత్రం 20 వ వార్షికోత్సవం సందర్భంగా వేదపండితులు, రుత్వికులు ఆధ్వర్యంలో బుధవారం మహా పూర్ణాహుతి, మహా కుంభాబిషేకం, క్షేత్ర దేవతలకు అభిషేకాలు, ఉత్సవ మూర్తుల నగరోత్సవం, రాత్రికి హరి హర శాంతి కల్యాణం వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అందరూ పాల్గొని క్షేత్ర దర్శనం చేసుకుని స్వామి వారి దర్శనం, ఆశీస్సులు తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరారు.శ్రీ హరిహర క్షేత్రం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.శిద్దా వెంకటసుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో వార్షికోత్సవానికి విచ్చేసిన భక్తులకు,ఉచితబస్, అన్నదాన సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

## స్వచ్ఛమైన జీవినం వైపు సంచార జాతుల అడుగులు-ఆర్‌డిఒ

**అద్దంకి ,మార్చి 31,ప్రభాతవార్త**
ప్రభుత్వం స్వచ్ఛందసంస్థలు కలిసి వెనుకపడిన వర్గాలను అభివృద్ధి నడిపించడంతో పాటు సమాజంలో మార్పుకు దోహదం చేస్తాయని అద్దంకి ఆర్‌డిఒ జాన్సన్ అన్నారు. మంగళవారం దళిత బహుజన రిసోర్సు సెంటర్ సహకారంతో తాళ్ళూరు,ముండ్లమూరు, మండలాలకు చెందిన సంచార జాతులకు చెందిన కుటుంబాల వారి జీవన ప్రమాణం మెరుగు పరచడం కొరకు,వారికి ఆర్‌డిఒ సమక్షంలో చేపల వలలు,చిరువ్యాపారం చేసుకునే వారికి వస్తువులు, అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, అంకం కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# 15 ఏళ్ళగా అద్దంకిలో వంద నివాస గృహాల వారు అవస్థలు

**- నాటి రెవిన్యూ అధికారుల తప్పిదం, వీరికి శాపం**

**- ఆ ప్రాంత వాసులకు తప్పని తిప్పలు**

**- కొనుగోలు అమ్మకాలకు అడ్డంకి**

**అద్దంకి , మార్చి 31,ప్రభాతవార్త**
అద్దంకి పట్టణంలోని వంద గృహాలు ఏర్పాటు చేసుకొని నివాసాలు, వుంటున్నప్పటికీ 15ఏళ్ళ క్రితం రెవిన్యూ అధికారుల తప్పిదం వలన, వీరికి శాపంగా మారింది. ఈ నివాస ప్రాంతాల వారు కొనుగోలు, అమ్మకాలు చేయలేని స్థితిలో తమకు ఎవరు సాయం పడతారని 15ఏళ్ళగా ఎదురు చూస్తున్నారు. రెవిన్యూ రికార్డులలో నాడు నమోదు చేసిన పదాలతో, ప్రజల ఈ అసౌకర్యాన్ని ఎదుర్కుంటున్నారు. వీటిలో కమలేశ్వర మాన్యం సమీపంలోని 986/1ఎలోని ఎ.5.26 సెంట్ల భూమిలో సుమారు వందమంది నివాసగృహాలను ఏర్పాటు చేసుకున్నారు. అయితే 2010కి పూర్వం ఈ భూమిలో చట్టపరంగా కొనుగోలు,అమ్మకాలు,లోనులు పొందడం,తదితర సౌకర్యాలను వీరికి లభించాయి.అయితే ఆ ఏడాది రెవిన్యూచట్టాలలో వచ్చిన మార్పుల నేపద్యంలో మొత్తం 986 సర్వేనంబరులోని ఎ.12.80సెంట్లు కమలేశ్వరమాన్యం గతంలో నమోదు అయి వుండగా, ఆ ఏడాది ఆ సర్వేనంబరులో మొత్తం ఎ.18.05సెంట్లను కమలేశ్వరమాన్య భూమిగా నమోదు చేశారు. దీనితో కమలేశ్వరమాన్య భూమి ఎ.12.80సెంట్లభూమికి ప్రైవేటు వ్యక్తులకు చెందిన ఎ.5.25సెంట్లు భూమి కూడ రెవిన్యూ రికార్డులలో కమలేశ్వర స్వామి భూమిగా నమోదు అయింది.దీనితో సంబంధిత భూమికి చెందిన ప్రైవేటు వ్యక్తులకు కష్టాలు మొదలు అయ్యాయి. దీనిపై ప్రైవేటు వ్యక్తులు కొందరు, కోర్టులకు వెళ్ళి, ఎ.5.25 సెంట్లు భూమిని విడకొట్టాలని, ప్రైవేటు వ్యక్తుల భూమిగా పరిగణించాలని ఆదేశాలు వచ్చాయి. వెంటనే సంబంధిత భూమిని సబ్‌డివిజన్ చేసి, 986/1ఎగా మార్చి, 5.25ఎకరాల భూమిని విడగొట్టాలని రెవిన్యూ అధికారులకు ధరఖాస్తు చేసిన నేపద్యంలో సబ్‌డివిజన్ చేశారు. కాని రెవిన్యూ రికార్డులలో పూర్తిస్థాయిలో ఈ భూమిని ప్రైవేటు వ్యక్తులదిగా నమోదు చేయడంలో రెవిన్యూ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. అయితే ఎన్నికల సమయాలలో ఆయా పార్టీల నేతలు, సంబధిత భూమిలో నివాసాల వుంటున్న వారి వద్దకు వెళ్ళి ఈ సమస్యను మేము పరిష్కారిస్తాం, అంటారే తప్ప, పరిష్కరించిన వారు లేరు. ఈభూమికి సంబంధించి, దక్షణం వైపు, టైల్స్‌షాపు, ఉత్తరం గ్రంధి క్రిష్ణ భవనం, తూర్పు కాలువకట్ట హద్దు, పడమరం అద్దంకి మేదరమెట్ల - రహదారి హద్దులతో కూడిన 5.25ఎకరాల భూమికి సంబంధించిన సమస్యను రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి ఆప్రాంత నివాసులు,గార్లపాటి శ్రీనివాసరావు సారథ్యంలో తీసుకెళ్ళారు. అయితే మంత్రి ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళగా మంగళవారం జరిగిన సమీక్షలో ఈ సమస్యపై కలెక్టర్ స్థానిక అధికారులతో మాట్లాడినట్లు సమాచారం. ఏది ఏమైనా వంద నివాసగృహాల వారి సమస్యకు పరిష్కారం ఏప్పుడు లభిస్తుందోనని, ఆశగా ఎదురు చూస్తున్నారు.

